జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 168 విశాఖపట్నం | శుక్రవారం 04 మార్చి 2022 | 8 పేజీలు | వెల : 5.00




చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523


# ఏపీ రాజధాని అమరావతే..

## హైకోర్టు కీలక తీర్పు..








అమరావతి : ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన మూడు రాజధానుల విషయంలో రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పును ఇచ్చింది. అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలని హైకోర్టు ఆదేశించింది. రాజధాని పిటిషన్లపై విచారణకు అంగీకరించిన హైకోర్టు.. ప్రభుత్వానికి శాసన అధికారం లేదని తేల్చిచెప్పింది. రాజధాని విషయంపై మొత్తం 70 పిటిషన్లపై గురువారం ఉదయం త్రిసభ్య ధర్మాసనం తీర్పునిచ్చింది. సీఆర్డీఏ చట్టం ప్రకారమే ప్రభుత్వం వ్యవహరించాలని ఒకింత జగన్ సర్కార్‌కు కోర్టు మొట్టికాయలేసింది.

**సర్కార్‌కు డెడ్‌లైన్..**

భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కోర్టు తెలిపింది. ఆరు నెలల్లో ఒప్పందం ప్రకారమే అభివృద్ధి చేయాలని సర్కార్‌కు కోర్టు సూచించింది. అంతేకాదు.. 3 నెలల్లోనే రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు అప్పగించాలని ధర్మాసనం డెడ్ లైన్ కూడా విధించింది. రైతులకు అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వాలని జగన్ సర్కార్‌కు కోర్టు సూచించింది. మరోవైపు అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు కోర్టుకు నివేదిక ఇవ్వాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం చెప్పింది. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఉన్నది ఉన్నట్లుగా అభివృద్ధి చేయాల్సిందేనని కోర్టు సూచించింది.

**తనఖా పెట్టొద్దు..**

అమరావతి భూములను తనఖా పెట్టడానికి వీల్లేదని.. రాజధాని అవసరాలకు తప్ప వేరే వాటికి ఇవ్వొద్దని కూడా కోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా.. పిటిషన్ల ఖర్చు కోసం రూ. 50వేలు కూడా ఇవ్వాలని కోర్టు తెలిపింది. కొంతమంది న్యాయమూర్తులు ఈ కేసులు విచారించొద్దన్న పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. రాజధానిపై ఎలాంటి చట్టాలు చేసే అధికారం అసెంబ్లీకి లేదన్నారు. మొత్తానికి చూస్తే రాజధాని విషయంలో ఏపీ ప్రభుత్వానికి ఈ తీర్పు బిగ్ షాక్ అని చెప్పుకోవచ్చు.

(మిగతా 2లో..)

# ఉద్యోగులకు రిటైర్మెంట్ వయసు, పెన్షన్ పెంపు..!



ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం త్వరలో ఉద్యోగులకు శుభవార్త చెప్పనుంది. ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు, పెన్షన్ మొత్తాన్ని పెంచే అంశాన్ని పరిశీలిస్తోంది. ఈ ప్రతిపాదనను ఆర్థిక సలహా కమిటీ ప్రధానమంత్రికి పంపింది. ఇందులో దేశంలోని వ్యక్తుల పని వయస్సు పరిమితిని పెంచడంపై చర్చ జరిగింది. దీంతో పాటు దేశంలో రిటైర్మెంట్ వయస్సును పెంచడంతో పాటు, యూనివర్సల్ పెన్షన్ సిస్టమ్‌ను కూడా ప్రారంభించాలని ప్రధాని ఆర్థిక సలహా కమిటీ తెలిపింది. కమిటీ నివేదిక ప్రకారం.. ప్రతి నెల ఉద్యోగులకు కనీసం 2000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి. దేశంలోని సీనియర్ సిటిజన్ల భద్రత కోసం మెరుగైన ఏర్పాట్లు చేయాలి. పని చేసే జనాభా పెరగాలంటే రిటైర్మెంట్ వయస్సును పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొంది. సామాజిక భద్రతా వ్యవస్థపై ఒత్తిడిని తగ్గించడానికి ఇది చేయవచ్చని సూచించింది. 50 ఏళ్లు పైబడిన వ్యక్తుల నైపుణ్యాభివృద్ధి గురించి కూడా చర్చ జరిగింది. స్కిల్ డెవలప్‌మెంట్ జరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి విధానాలను రూపొందించాలని నివేదికలో పేర్కొన్నారు. ఈ ప్రయత్నంలో అసంఘటిత రంగంలో నివసిస్తున్నవారు, మారుమూల ప్రాంతాలు, శరణార్థులు, శిక్షణ పొందే స్తోమత లేని వలసదారులు కూడా ఉండాలని సూచించారు. అయితే వారికి తప్పనిసరిగా శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రపంచ జనాభా ప్రాస్పెక్ట్స్ 2019 ప్రకారం.. 2050 నాటికి భారతదేశంలో దాదాపు 32 కోట్ల మంది సీనియర్ సిటిజన్లు ఉంటారని అంచనా. అంటే దేశ జనాభాలో దాదాపు 19.5 శాతం మంది రిటైర్డ్ కేటగిరీలోకి వెళ్తారు. 2019 సంవత్సరంలో భారతదేశ జనాభాలో 10 శాతం లేదా 140 మిలియన్ల మంది సీనియర్ సిటిజన్ల కేటగిరీలో ఉన్నారు.

## జిల్లాల పునర్వ్యవస్థీకరణపై సీఎం జగన్ సమీక్ష

అమరావతి: జిల్లాల పునర్వ్యవస్థీకరణపై సీఎం జగన్ గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి బొత్స సత్యన్నారాయణ, ప్లానింగ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల విభజనపై ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, పరిష్కారంపై చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు తెలిపిన అభ్యంతరాలు, ఫిర్యాదులు వాటి పరిష్కారాలపై చర్చిస్తున్నట్లు తెలియవచ్చింది. అలాగే జిల్లాల ఏర్పాటు, పేర్లపై ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సలహాలపై ఈ సమావేశంలో చర్చిస్తున్నట్లు సమాచారం.

# ఏపీ ఇంటర్మీడియట్ పరీక్షలు వాయిదా




అమరావతి: రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు వాయిదా వేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త పరీక్షల తేదీలను గురువారం వెల్లడించింది. ఏప్రిల్ 22 నుంచి మే 12 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఇటీవల ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఇంటర్మీడియట్ పరీక్షలు ఏప్రిల్ 8 నుంచి ప్రారంభమై 28వ తేదీతో పూర్తవ్వాల్సి ఉంది. కాగా జేఈఈ మెయిన్ ఏప్రిల్ 16 నుంచి 21 వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇంటర్ పరీక్షలను మొత్తం వాయిదా వేయాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది. కాగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు మాత్రం యధావిధిగా మార్చి 11 నుంచి 31 వరకు జరుగనున్నాయి.

# ఈ విజయం 5 కోట్ల మంది ప్రజలది: చంద్రబాబు

అమరావతి: ఎప్పటికైనా ధర్మం, న్యాయం గెలుస్తుందని అమరావతి ఉద్యమాన్ని చూస్తే అర్థం అవుతుందని టీడీపీ అధినేత, ఏపీ ప్రతిపక్ష నేత చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతిపై కోర్టును తీర్పును ఆయన స్వాగతించారు. రాజధాని విషయంలో ఎందుకు మాట తప్పాడో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ తాడేపల్లిలో ఇల్లు కట్టుకున్నాడని, రాజధాని ఇక్కడే అన్నారని, 3 క్యాపిటల్ అని ఇప్పుడు మూడు ముక్కల ఆట మొదలు పెట్టాడని చంద్రబాబు గుర్తు చేశారు. పశువులు కూడా వీళ్లతో పోల్చితే ఒప్పుకోవని ఎద్దేవా చేశారు. రాజధానిలో ఒకే వర్గం అని తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. ముంపు లేని చోట ముంపు అని ప్రచారం చేశారని, కృష్ణానది పక్కన ఉండే భూమిని శ్మశానం అన్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్మార్గులు ఉంటారని పక్కగా సీఆర్డీఏ చట్టం చేశామని చెప్పారు. 807 రోజులు రైతులు ఆందోళన చేస్తే అవమానించారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. "మహిళా రైతులు వీరోచితంగా పోరాడారు. పాదయాత్రకు వెళ్ళిన రైతులను ఎంత ఇబ్బందులు పెట్టారో అంతా చూశాం. అంతిమంగా ధర్మమే గెలుస్తుందని అమరావతి పోరాటం చాటింది. తప్పుడు నిర్ణయాలతో జగన్ చరిత్ర హీనునుడిగా మిగిలిపోతారు. ఈ రోజు కోర్టు ద్వారా వచ్చిన విజయం 5 కోట్ల తెలుగు ప్రజలది. రాజధాని ఉద్యమ రైతులకు, ప్రజలకు అభినందనలు. సిగ్గు లేకుండా నాకు కులం అంట గడుతున్నారు. నాకు ఏ కులం లేదు... పేదలే నా కులం." అని చంద్రబాబు అన్నారు.

# ఉక్రెయిన్‌లో బందీలుగా భారతీయ విద్యార్థులు..

## రష్యా సంచలన ప్రకటన



ఉక్రెయిన్: రష్యా – ఉక్రెయిన్ మధ్య యుద్ధం భీకరంగా కొనసాగుతోంది. రష్యా ఉక్రెయిన్‌లోని కీలక నగరాలను స్వాధీనం చేసుకునేందుకు దాడులతో విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తీసుకొచ్చేందుకు కేంద్రం ఆపరేషన్ గంగాను నిర్వహిస్తోంది. ఈ తరుణంలో బుధవారం రష్యా కీలక ప్రకటన చేసింది. ఉక్రెయిన్ కొందరు భారతీయ విద్యార్థులను బందీలుగా ఉంచినట్లు రష్యా తెలిపింది. ఖార్కివ్ నుంచి భారతీయ విద్యార్థులను తరలించడానికి రష్యా ప్రయత్నిస్తుండగా.. ఉక్రెయిన్ బలగాలు భారతీయులను బందీలుగా పట్టుకున్నాయని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. మంత్రిత్వ శాఖ అధికారిక ప్రతినిధి, మేజర్ జనరల్ ఇగోర్ కోనాషెంకోవ్ మాట్టాడుతూ.. తమకందిన సమాచారం ప్రకారం.. ఉక్రేనియన్ నుంచి బెల్గోరోడ్‌కు

(మిగతా 2లో..)

అసెంబ్లీ సమావేశాలు బహిష్కరించే యోచనలో టీడీపీ అన్నపూర్ణ మ్యారేజెస్ వరల్డ్ వైడ్‌గా తెలుగు వారు ఎక్కడున్నా అన్ని కులముల వారికి పెళ్లి సంబంధములు కుదర్చడంలో టాప్ పొజిషన్సంఎం 93979 79750అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు బహిష్కరించే యోచనలో టీడీపీ పొలిట్‌బ్యూరో ఉంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు వెళ్లాలా వద్దా? అనే దానిపై టీడీపీ పొలిట్‌బ్యూరో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. టీడీఎల్పీలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని టీడీపీ నేతలు చెబుతున్నారు. కౌరవసభను తలపించేలా ఏపీ అసెంబ్లీ సమావేశాలున్నాయని టీడీపీ నేతలు మండిపడుతున్నారు. ప్రజాసమస్యలపై అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారారని ఎద్దేవాచేశారు. ఏడాది పాటు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల

# ఏపీకి వాతావరణ శాఖ అలర్ట్..


## బంగాళాఖాతంలో అల్పపీడనం..




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురుస్తాయంటోంది వాతావరణశాఖ కీలక సూచన చేసింది. దక్షిణ మధ్య బంగాళాఖాతం, భూమధ్యరేఖ ప్రాంతంలోని హిందూ మహా సముద్రంలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. గురువారం మధ్యాహ్నానికి ఇది తీవ్ర అల్పపీడనంగా మారుతుందని తెలిపింది. రాబోయే 24 గంటల్లో వాయుగుండం బలపడే అవకాశముందని అంచనా వేస్తోంది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ తమిళనాడు తీరానికి దగ్గరగా వచ్చే అవకాశాలున్నాయి తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 4వ తేదీ నుంచి రాయలసీమ, కోస్తాంధ్ర తీరాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు వెల్లడించింది. ఈ నెల 4 నుంచి నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలో చాలా చోట్ల వర్షాలు కురవనున్నాయి. తీరం వెంబడి 45–55 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా, రాయలసీమల్లో గురు, శుక్రవారాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వానలు కురిసే అవకాశం ఉంది. ఈ నెల 4 నుంచి 7 వరకు అక్కడక్కడా వానలు కొనసాగుతాయని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

**అత్యవసరమైతే తప్ప..**

ఇంట్లో నుంచి బయటకు రావద్దని వాతావరణ శాఖ సూచించింది. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున (మిగతా 2లో..)

## కోనసీమ ముద్దు బిడ్డ బాలయోగికి ఘన నివాళి



కొత్తపేట ( ప్రజాపాలన ప్రతినిధి ) :దివంగత మాజీ లోక్ సభ స్పీకర్ కోనసీమ ముద్దు బిడ్డ స్వర్గీయ జి.ఎమ్.సి బాలయోగి 20వ.వర్ధంతి సందర్భంగా కొత్తపేట నియోజకవర్గ నాయకులతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ బండారు సత్యానందరావు బయలుదేరి అమలాపురం బలయోగి ఘాట్ కు వెళ్లి వారి తనయుడు హరీష్ మాధుర్ తో కలసి ఆ మహనీయునికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బలయోగి గారితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

## నరసరావుపేట ఎన్జీవో పట్టణ అధ్యక్షుడిగా నరసింహారావు



నరసరావుపేట. ప్రజా పాలన : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నరసరావుపేట పట్టణ అధ్యక్షుడిగా పొనుగుపాడు నరసింహారావు ను నియమించినట్లు ఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పిల్లి రాజు తెలిపారు .పట్టణంలోని షాపింగ్ కాంప్లెక్స్ నందు గురువారం నరసింహారావుకు రాష్ట్ర కార్యదర్శి పిల్లి రాజు నియామక పత్రాని అందజేశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన నరసింహారావు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి లో పనిచేయటం చాలా సంతోషంగా ఉందని, పట్టణ అధ్యక్షుడిగా ఇచ్చిన బాధ్యతను బాధ్యతగా తీసుకొని సేవ చేస్తానని తెలిపారు.

## రొంపిచర్ల మండలములో పర్యటించిన గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట: ప్రజాపాలన : రొంపిచర్ల మండలంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. విపర్లరెడ్డిపాలెం గ్రామంలో శ్యాగంరెడ్డి పెద్దకొండారెడ్డి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్యాగంరెడ్డి పెద్దకొండారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.లిఅనంతరం ఆరేపల్లి గ్రామంలో మద్దుకూరి అక్కపాపయ్య దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.లికార్యక్రమంలో జెడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి , రొంపిచర్ల మండల కన్వీనర్ పచ్చవ రవీంద్ర బాబు , మండల నాయకులు గుండాల వెంకటేష్ , సుబ్బారెడ్డి , కొరుగుంట్ల శ్రీనివాసరెడ్డి , పొలిమేర వెంకట రెడ్డి , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో కుమార్



పి గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి : పి గన్నవరం సింగంశెట్టి ప్రభావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పి గన్నవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఐ ఇ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాలలో అందుతున్న సదుపాయాల గురించి ఆరా తీశారు అదే విధంగా మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తివ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.ఎస్.వి.ప్రసాద్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గూటం శ్రీనివాసరావు మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు నేలపూడి దామోదర్ అంబటి సత్యమణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## బాలయోగి సేవలు మరువలేనివి: టీడీపీ నేత పులపర్తి రవిబాబు



పి గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి :కోనసీమ ముద్దుబిడ్డ కోనసీమ అభివృద్ధి ప్రదాత దివంగత మాజీ లోక్ సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి వర్ధంతి సందర్భంగా స్థానిక పి గన్నవరం ఆక్విడెక్ట్ వద్ద గల బాలయోగి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి తనయుడు పులపర్తి రవికుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోన సీమ అభివృద్ధికి దిగవంగత నేత బాలయోగి ఎంతో సేవలు అందించారని ఆయన పాలన స్ఫూర్తే ఇప్పటి నాయకులకు ఆదర్శంగా నిలిచాయని ఆయన అన్ని వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులుమాజీ ఎంపీటీసీ నక్కా వీరవెంకట సత్యనారాయణ, వార్డు మెంబర్ పెచ్చెట్టి ఈశ్వర్రావు తెలుగుదేశం నాయకులు బాలయోగి అభిమానులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను"



నందిగామ మార్చి 3 ప్రజాపాలన ప్రతినిధి:జగ్గయ్య పేట నియోజకవర్గం నందిగామ మండలం దామలూ రు ( కూడలి ) గ్రామంలో శ్రీ సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నా రు. ఈ దర్శన కార్యక్రమంలో భాగంగా ఆలయ అధి కారులు ఉదయ వాన్ని ఘన స్వాగతం పలికి శాలు వాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధి కారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## భారతీయ విద్యార్థులను వారి స్వస్థలాలకు చేర్చాలి: ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ



చిలకలూరిపేట:(ప్రజా పాలన)ఉక్రెయిన్ దేశం లో యుద్ధం ప్రభావంలో చిక్కుకుని పోయిన భారతీయ విద్యార్థులను వారి స్వస్థలాలకు చేర్చాలని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలాది మంది భారతీయ విద్యార్థులు ఉక్రెయిన్ లోనే ఇరుక్కొని పోయారని, వారిలో 76 మంది గుంటూరు జిల్లా విద్యార్థులు ఉండటం మరింత బాధాకరమన్నారు. ప్రాణభయంతో స్వస్థలాలకు చేరుకోవాలని సరిహద్దుల కు చేరుకొన్న విద్యార్థులు భయానక పరిస్థితుల్లో కాలం వెళ్లదీస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. భారత విద్యార్థులను రష్యా సైన్యం తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న వైనం బాధాకరం అని అన్నారు. అక్కడి ప్రభుత్వం, సైనిక అధికారులతో మాట్లాడి భారతీయ విద్యార్థులకు ఎలాంటి హాని తలపెట్టకుండా సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం భారత విద్యార్థులకు పూర్తి రక్షణ కల్పించి కావలసిన సౌకర్యాలతో స్వస్థలాలకు సత్వరమే చేర్చాలన్నారు. కేంద్రం ఆధ్వర్యంలో ప్రారంభించిన ఆపరేషన్ గంగ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ప్రతిఒక్క విద్యార్థినీ క్షేమంగా స్వస్థలాలకు చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులకు ఎలాంటి హాని జరిగినా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ విద్యార్థుల తరపున పోరాడుతుందని హెచ్చరించారు.

## రామ్మోహన్ నాయుడుకు పలువురి అభినందనలు



నరసాపురం, మార్చి 3 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ అఖిలపక్ష జేఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచి పలువురి అభినందనలు అందుకుంటున్నారు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనేత, ఎన్నారై కొవ్వలి రామ్మోహన్ నాయుడు. అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీ అనంతరం జరిగిన బహిరంగ సభలో కొవ్వలి రామ్మోహన్ నాయుడు తన సన్నిహితుడు సంకు భాస్కర నాయుడు ద్వారా జేఏసీ నేతలకు రూ. 2 లక్షల రూపాయల చెక్కును జేఏసీ నిరసన కార్యక్రమాలకు విరాళంగా అందజేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. అంతేకాకుండా ఈ భారీ నిరసన కార్యక్రమానికి హాజరైన ప్రజలకు, వివిధ పార్టీల కార్యకర్తలు సుమారు రెండు వేల మందికి తన ఆర్థిక సహకారంతో భోజనం మరియు మంచినీళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ కార్యక్రమాలకు ఆర్థికంగా సహకారం అందిస్తున్న కొవ్వలి రామ్మోహన్ నాయుడును శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఏ షరీఫ్, తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, తెదేపా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, జేఏసీ నేతలు నెక్కంటి సుబ్బారావు, కోటిపల్లి సురేష్, డాక్టర్ ఇలపకుర్తి ప్రకాష్, పలువురు ప్రజలు, ప్రజాసఘాల నాయకులు తమ అభినందనలు తెలియజేశారు.

## బలుసులరావు మాస్టారును పరామర్శించిన తోట ఫణి



ఉండి, మార్చి 3 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉండి మండలం పాములపర్రు గ్రామ సర్పంచ్ కేసన శాంతకుమారి భర్త బలుసురావు మాస్టారును తెదేపా సీనియర్ నేత, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు తోట ఫణిబాబు గురువారం పరామర్శించారు. బలుసులరావు మాస్టారు ఉపాధ్యాయ వృత్తిలోనూ, మంచి నాయకుడిగా పాములపర్రు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ తనకు చేతనైన సహాయం చేస్తూ పాములపర్రు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు ఇటీవల కాలంలో బలుసులరావు మాస్టారు కొంత అనారోగ్యం పాలవడం తర్వాత కోలుకొని క్షేమంగా ఇంటికి రావడంతో తోటఫణి బాబు ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఫణిబాబు మాట్లాడుతూ బలుసులరావు మాస్టారు తనకు మార్గదర్శిగా ఉండేవారని అటువంటి వ్యక్తి అనారోగ్యం పాలవడం తనను చాలా బాధించిందని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ భగవంతునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. పది మందికి సేవచేసే మాస్టారు ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయనను పరామర్శించిన వారిలో కోమటి నరేంద్రబాబు, టిడిపి గ్రామ అధ్యక్షుడు కేసన శేషగిరి ,మారిశెట్టి రాంబాబు, దర్శి పరదేశి, కేసన రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## రైతుల పక్షపాతి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



నందిగామ మార్చ్ 3 ప్రజా పాలన ప్రతినిధి: నందిగామ మండలం మాగల్లు గ్రామంలో వైఎస్సార్ యంత్ర సేవ పథకం లో భాగంగా శ్రీ వెంకటేశ్వర రైతు నేస్తం సి హెచ్చి గ్రూప్ కి రాయితీ మీద మంజూరైన 4.73 లక్ష ల రూపాయల విలువ చేసే వ్యవసాయ పరికరాల ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు. సామినేని ఉదయభాను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని, రైతే రాజు అన్న నానుడి నిజం చేయాలని పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రి గారని,గతంలో రైతు సబ్సిడీ విత్తనాలు కోసం ఆఫీసు లు చుట్టూ తిరి గే భయంకరమైన పరిస్థితి ఈరోజు ఎక్కడ లేదని, త మ గ్రామాల్లో నే రైతు భరోసా కేంద్రాలు ద్వారా అనేక సేవలు ప్రభుత్వం నేరుగా అందిస్తుంది అని, అలాగే ఈరోజు ప్రభుత్వం రైతుల కోసం పెట్టుబడి నిమిత్తం ప్రతి యేడాది రూ. 12500/- రైతు ఎకౌంటు లో ఎ టువంటి దాళారి విధానం లేకుండా అందిస్తుందని, గ త ప్రభుత్వాలు ఏరోజు రైతు కి ఇంత ప్రాధాన్యత ఇ వ్వలేదని, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖ రరెడ్డి ఏవిధంగా అయితే పాదయాత్ర లో రైతు కష్టా లు చూసి చలించి ఉచిత విద్యుత్ అందించి రైతు గుండెల్లో గుడి కట్టుకున్నారో ఇప్పుడు ఆయన బాట లో ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి రైతులకు ఎంత మంచి చే యాలో అంత చేస్తున్నారు అని, ఈరోజు మన రాష్ట్రం లో రైతు కు ఉన్న భరోసా దేశంలో ఎక్కడా లేదని, రా జకీయ విమర్శలు చేయడానికి చాలా చేయవచ్చు అ ని కానీ ప్రజలు అవకాశాన్ని ఇచ్చినప్పుడు ఏం చేసా మో ఒక సారి ప్రతిపక్ష నేత లు పునరాలోచించాలని,రై తులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను విని యోగించుకొని మెరుగైన పంట దిగుబడి సాధించేం దుకు ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, నాదెండ్ల నాని, కొల్లూరు ఉమా,ఏవో ఖాసిమ్ తదితర గ్రామ వైసీపీ ముఖ్య నాయకులు,పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను నట్టేట ముంచిన జగన్ ప్రభుత్వం



కాకినాడ: ప్రజా పాలన ప్రతినిధి:అవుట్సోర్సింగ్ ,కాంట్రాక్ట్ కార్మికులకు 26,000 జీతం ఆ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పి మున్సిపల్ కార్మికులు కు మోసపూరిత హామీలు ఇచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి నట్టేట ముంచారని ఏపీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కాకినాడ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు విమర్శించారు.గురువారం మున్సిపల్ కార్మికుల విస్తృతస్థాయి సమావేశం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు ,బొబ్బిలి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ఉపధ్యక్షుడు తాటిపాక మధు మాట్లాడుతూ అస్ తోస్ మిశ్రా కమిషన్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇరవై నాలుగు వేలు జీతం ఇవ్వమని కోరిన ముఖ్యమంత్రి ఇవ్వకుండా మొక్కుబడిగా మూడు వేలు మాత్రమే పెంచారని ఇది చాలా దారుణం అన్నారు . పెరుగుతున్న ధరలు ,ఇంటి అద్దెలు ,నిత్యావసర వస్తువులు ఇవన్నీ కార్మికుడికి బతకలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. ఈనెల 28 ,29 తేదీల్లో జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు మున్సిపల్ కార్మికులు సంపూర్ణ మద్దతు తెలియజేస్తానామన్ని ఆయన ప్రకటించారు.ఈనెల 6,7 ,8 తేదీల్లో జరుగు ఏ ఐ టి యు సి రాష్ట్ర మహాసభలు ను కార్మికులకు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఇంకా ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మణ్ ,సత్యనారాయణ ,నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

## ఉక్రెయిన్‌లో బందీలుగా భారతీయ విద్యార్థులు..

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లాలనుకునే భారతీయ విద్యార్థులను ఖార్కివ్‌లో ఉక్రెనియన్ అధికారులు బలవంతంగా నిర్బంధిస్తున్నారంటూ పేర్కొన్నారు. భారత పౌరులను సురక్షితంగా తరలించడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడానికి సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయంటూ స్పష్టంచేశారు. భారతదేశం ప్రతిపాదించినట్లుగా వారి సైనిక రవాణా విమానాలు లేదా భారతీయ విమానాలతో రష్యా భూభాగం నుంచి వారిని సురక్షితంగా ఇంటికి పంపుతామని పేర్కొన్నారు.

## ఏపీ రాజధాని అమరావతే

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతికి ఓ 'లక్ష'!**

కాగా.. ఇప్పటికే ప్రభుత్వం, రైతుల వాదనలు విన్న కోర్టు.. గురువారం నాడు కీలక తీర్పునే ఇచ్చింది. నిన్నటి నుంచి హైకోర్టు తీర్పుపై రాజధాని రైతుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. తీర్పు ఎప్పుడెప్పుడు వస్తుందా అని శిబిరాల్లో టీవీలు పెట్టుకుని మరీ రైతులు వేచి చూశారు. అయితే తీర్పు అనుకూలంగా రావడంతో శిబిరాల్లో సంబరాలు చేసుకుంటున్నారు. ఈ తీర్పు అనంతరం రైతు సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఆంధ్రప్రదేశ్ రాజధాని 'అమరావతి'లో సచివాలయ నిర్మాణానికి కేంద్రం బడ్జెట్‌లో అక్షరాలా లక్ష రూపాయలు కేటాయించిన విషయం తెలిసిందే. రూ.1214.19 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం మొదలుపెట్టిన కేంద్రీయ సచివాలయం కోసం ఈ కేటాయింపులు చేసింది. గత ఏడాది కూడా ఈ పద్దు కింద రూ.లక్ష కేటాయించడం గమనార్హం.

## ఏపీకి వాతావరణ శాఖ అలర్ట్..

(మొదటి పేజీ తరువాయి)

మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని పేర్కొంది. ఇప్పటికే సముద్రం లోపలకు వేటకు వెళ్లిన వారు వీలైనంత త్వరగా తీరానికి చేరుకోవాలని సూచించారు. గతేడాది నవంబర్ లో జరిగిన వరద బీభత్సాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. తీరం వెంబడి 45నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు.

**గతేడాది నవంబర్‌లో వర్ష బీభత్సం..**


గతేడాది నవంబర్‌లో చిత్తూరు, అనంతపురం, కడప, నెల్లూరు జిల్లాల్లో వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాయుగుండం కారణంగా రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు నాలుగు జిల్లాల్లో 24 మంది మృతి చెందారు. భారీ వర్షాలతో చిత్తూరు, కడప, నెల్లూరు, అనంతపురం జిల్లాలు చిగురుటాకులా వణికిపోయాయి. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పునరావాస శిబిరాల్లో ఉన్న వారికి ప్రభుత్వం కుటుంబానికి రూ. 2వేలు ఆర్థిక సహాయం అందించింది. తిరుపతిలో 30 ఏళ్లలో ఎన్నడూ లేనంత వర్షం కురిసింది. భారీ వర్షాల వల్ల తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ. 4కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లింది. ఘాట్ రోడ్ లో కొండచరియలు విరిగిపడ్డాయి. రక్షణ గోడలు దెబ్బతిన్నాయి.

## జాతీయ స్థాయి కమిటీ నెంబర్‌గా పూసపాటి బాలాజి



చిలకలూరిపేట: (ప్రజా పాలన) : శ్రీ దత్త సాయి అన్నదాన సమాజము మరియు జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి కి ఢిల్లీ కి చెందిన దేశ స్థాయి ఘనప్రతిష్ఠ వహించిన అంతర్జాతీయ సంస్థ గుర్తింపునపొందిన అమర్ శ్రద్ధ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ మెంబర్ గా ఎన్నికయ్యారు.గత సంవత్సరం ఆంధ్రప్రదేశ్ కి మెంబెర్ గా ఉన్న బాలాజికి ఈ సారి దేశ స్థాయి కమిటీ నెంబర్ గా అవకాశం ఇచ్చారు.మెయిల్ ద్వారా బాలాజి కి ధృవీకరణ పత్రం పంపించడం జరిగింది.దేశ ము లో ఉన్న అన్ని రాష్ట్రాల్లో అమర్ శ్రద్ధ చారిటబుల్ ట్రస్ట్ బ్రాంచి కార్యాలయాలు ఉన్నాయి అని,వాటి ద్వారా షిర్డీసాయి లో,ముఖ్య పట్టణాలలో సేవ కార్య క్రమాలు నిర్మావహిస్తూ ఉంటారు.విద్య,ఆరోగ్యం కొరకు నిధులు ఖర్చుచేస్తుఉంటారని తెలిపారు.బాలాజి చేస్తున్న సేవ కార్యక్రమలు గుర్తించి అతని సేవలు అవసరమని గుర్తించి దేశ స్థాయి కమిటీ నెంబర్ గా అవకాశం ఇచ్చారు.ఈ సంవత్సరం 2022 ఫిబ్రవరి నుంచి 2023 ఫిబ్రవరి వరకు తను మెంబెర్ గా ఉంటారని తెలిపారు.

## మన్నెం అశోక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి : మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట: (ప్రజా పాలన)పట్టణ పరిధిలోని గణపవరనికి చెందిన మన్నెం అశోక్ అండర్-19 జాతీయ స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ నెలలో ఉత్తరప్రదేశ్ లో జరిగే శిక్షణ శిబిరానికి హాజరు కావడానికి సన్నద్ధం అయినారు. ఈ క్రమంలో అశోక్ ను మాజీ మంత్రి, రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా, ప్రత్తిపాటి పుల్లారావు , అశోక్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, అశోక్ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, జాతీయ జట్టుకు ఎంపిక కావడం గర్వపడే విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, గణపవరం నాయకులు పాల్గొనడం జరిగింది.

## డీజీపీని కలిసిన నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు



గుంటూరు.ప్రజాపాలన : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డీజీపీ కే.వీ రాజేంద్రనాథ్ రెడ్డి ని మంగళగిరిలోని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు .

# కోటప్పకొండ తిరునాళ్ళను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు

## ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సుమారు 17 లక్షల మంది వచ్చారని వెల్లడి తాను ట్రాఫిక్ లో చిక్కుకున్నట్లు వచ్చిన వార్తలను ఖండించిన ఎమ్మెల్యే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తిరుణాళ్ల విజయవంతమవ్వడం పట్ల హర్షం



నరసరావుపేట: ప్రజాపాలన : కోటప్పకొండ తిరునాళ్ళను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గోపి రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అనుకున్న దానికంటే ఈ ఏడాది ఎక్కువ మంది వచ్చారని తెలిపారు. ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ప్రకారం సుమారు 17 లక్షల మంది వచ్చారని తెలిపారు. 2 లక్షల మంది స్వామిని దర్శించుకోగా... 15 లక్షల మంది తిరుణాళ్లకు వచ్చారని అన్నారు. విస్తారంగా ఏర్పాట్లు చేయడం ద్వారా ఎక్కడా ఇబ్బందులు కలగలేదన్నారు. పోలీసు శాఖకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. శానిటేషన్ పరంగా బ్రహ్మాండంగా పని చేశారని ప్రశంసించారు. మున్సిపల్ సిబ్బంది పనితీరు తిరుణాళ్లకు మంచి పేరు తెచ్చిందన్నారు. గతంలో కొండపైన సాయంత్రమయ్యే సరికి చూస్తే వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, కనిపించేవని.. కానీ ఈ ఏడాది ప్రభుత్వం ఇచ్చిన గార్బేజ్ వాహనాలు ద్వారా చెత్తాచెదారాన్ని సులువుగా తొలగించగలిగామని తెలిపారు. క్యూ లైన్లు మజ్జిగ, వాటర్, పాలు అందించడం పట్ల భక్తులు కూడా సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. వలంటీర్లు కూడా బాగా పని చేశారని.. సత్యసాయి ట్రస్ట్ వారు బాగా సహకారం అందించారని కోనియాడారు. ఓంకార స్వరం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచేసిందని.. ఈ ఏడాది ఏర్పాటు చేసిన నంది విగ్రహం, మేధా దక్షిణామూర్తి విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయని తెలిపారు. ఎంపీ ఇచ్చిన ఉచిత లడ్డూ ప్రసాదం ప్రతి ఒక్కరికి ఇబ్బంది లేకుండా అందజేశామని అన్నారు. 17లక్షల మంది వస్తే నడవటానికి కూడా కాళీ లేదన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చినప్పుడు ట్రాఫిక్ స్తంభించడం సహజం అని అన్నారు. ట్రాఫిక్ లో తాను చిక్కుకున్నట్లు మీడియాలో వచ్చిన వార్తలను ఖండించారు. తాను ప్రభల వద్ద ఉన్నప్పుడు ట్రాఫిక్ స్తంభించినట్లు సమాచారం వచ్చిందని.. వెంటనే గురవాయపాలెం కాలవకట్ట రోడ్ లోకి వెళ్లి ఎదురు వచ్చే వారిని వెనక్కి పంపడం జరిగిందన్నారు. పెట్లూరి వారి పాలెం వద్ద సుమారు రెండు గంటలుండి ట్రాఫిక్ ను పునరుద్ధరించామని తెలిపారు. ఏర్పాట్లు చేయడంలో ఎక్కడా నిర్లక్ష్యం చేయలేదను అన్నారు. మీడియా సమావేశానికి ముందు.. డీఎస్పీ విజయ భాస్కర్ రావు తమ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చారు. తిరుణాళ్లను విజయవంతం చేయడానికి పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. పూలమాల వేసి శాలువా కప్పి సన్మానించారు.

# పూలే, అంబేద్కర్ రాజ్యాధికార సమితి వార్తలు

## జై భీమ్!!

మిత్రులారా!!
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (PARS)ప్రధాన ఆశయము లు..
1 బిసి.సీఎం కావాలని
2.మహిళలకు అన్నిటి లో 50% వాటా ఉండాలని
3. రిజర్వేషన్ వద్దు,జనాభా ప్రాతిపదికన రెప్రజంటేషన్ కావాలి
4.5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉండాలని
5. SC,ST,Muslim,క్రిష్టియన్, బుద్దిస్ట్ లకు ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గాలు రావాలి
6.సమతా కులం కావాలని
ఈ ఆశయాలు నచ్చిన వారు వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి సమర్ధిస్తూ బహుజన రాజ్యాధికార ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరుతున్నాం.
https://ambedkarrajaneethi.com/
http:// puleambedkar rajyadhikarasamithi.com/
బహుజన రాజ్యాధికారం కోరుకునే ప్రతి ఒక్కరికి ఆహ్వానం
Sivabhagyarao bahujan IRS vrs National convenor
గూడూరు సీతామహాలక్ష్మి బహుజన,AP Incharge ,CWC member,PARS

## ఈ నెల ఐదో తారీకు జరిగే మహా దీక్షను జయప్రదం చేయండి: ఎమ్మార్పీఎస్

నరసరావుపేట.ప్రజాపాలన : ఈనెల 5వ తారీఖున జరిగే మహా దీక్ష



జయప్రదం చేయాలని, పల్నాడు జిల్లా పేరును గుర్రం జాషువా జిల్లాగా పేరు పెట్టాలంని చేస్తున్న మహా దీక్ష జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కనుమూరి కోటేశ్వర మాదిగ కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు . గురువారం కోటేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ నూతన పల్నాడు జిల్లాకు నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా పేరు పెట్టాలని మహా దీక్ష చేపట్టామని ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ ,ఇతర రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల వారు, ప్రజా సంఘాల వారు, ఎమ్మార్పీఎస్ నాయకులు ,కార్యకర్తలు ,విద్యార్థి సంఘాల నాయకులు, మహిళా నాయకులు పెద్దఎత్తున పాల్గొనాలని ఐదో తారీకు జరిగే దీక్షను జయప్రదం చేయాలని కోరారు. దీక్షను జయప్రదం చేయాలని నియోజకవర్గంలోని నగరికల్లు మండలం లోని చీమలమర్రి , కొత్తపల్లి, గుల్లపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ నియోజకవర్గ నాయకులు బొక్క వెంకటేశ్వర్లు, కొత్తపల్లి మరియదాసు, శాంసన్, దానియేలు, గ్రామ సర్పంచి కొత్తపల్లి ప్రసాద్, పేరయ్య ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్స్ ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా షేక్ హుస్సేనయ్య



మార్చి 03 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా షేక్ హుస్సేనయ్య నియమితులయ్యారు. ఈ మేరకు కడప పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ జాకట విజయ్ శేఖర్, ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా షేక్ హుస్సేనయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షులుగా షేక్ హుస్సేనయ్య, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా షేక్ హుస్సేనయ్యను సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు షేక్ హుస్సేనయ్య నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## అవిడి నుండి గంటిపెదపూడి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి



కొత్తపేట (ప్రజా పాలన ప్రతినిధి) :కొత్తపేట మండలం లో 1 కోటి 16 లక్షల రూపాయలతో 2.84 కిలోమీటర్ల మేర నిర్మించనున్న అవిడి గంటి పెదపూడి రోడ్డుకు అవిడి గ్రామంలో వినాయకుడి గుడి వద్ద కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి. ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షాల వారు వర్షాలు ఎక్కువ పడుతున్న సమయంలో రోడ్లు వేయాలని వివిధ రకాల కార్యక్రమాలు చేసారని మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని నిరూపిస్తూ సుమారు 17 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో గత 15 సంవత్సరాలుగా వేయకుండా వదిలేసిన వివిధ రోడ్లను నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో రోడ్ల నిర్మాణానికి సుమారు 2200 కోట్ల రూపాయలు కేటాయించారని, సంక్షేమంతో పాటూ అభివృద్ధి కూడా చేసి చూపిస్తామని అన్నారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన అవిడి గంటి పెదపూడి రోడ్డు 350 మీటర్లు సీసీ రోడ్డు వేస్తున్నామని మిగిలింది తారు రోడ్డు వేస్తామని అన్నారు. స్థానికులు మరియు నాయకుల అభ్యర్థన మేరకు సీసీ రోడ్డు మరో 100 మీటర్లు పెంచమని అధికారులను ఆదేశించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు



నందిగామమార్చ్ 3 ప్రజాపాలన ప్రతినిధి:పల్లగిరి, రాఘవాపురం ,కంచల, చందాపురం గ్రామాలలో డొంక రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావు శంఖుస్థాపన చేశారు. 15 వ ఆర్థిక సంఘం ని ధులు రూ.12.00 లక్షల అంచనా వ్యయంతో నూత నంగా నిర్మించనున్న సిసి రోడ్లు మరియు డొంక రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో నియోజ కవర్గంలోని గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నా మని , గ్రామాలలో రోడ్ల నిర్మాణాలతో పాటు డ్రైనేజీల నిర్మాణం ,మంచినీటి పైపులైన్ల సదుపాయాలు కల్పిం చడానికి పని చేస్తున్నామన్నారు ,గ్రామాల అభివృద్ధికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుం ద న్నారు , అందులో భాగంగానే డొంక రోడ్ల నిర్మాణా ల కు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి శంకుస్థాప నలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల సుందరమ్మ, జడ్పిటిసి గాదెల బాబు, సర్పం చులు రవి కిరణ్ రెడ్డి ,పెసరమల్లి సురేష్ ,చలమల మధు , చిరుమామిళ్ళ చందన మరియు ఎంపీటీసీలు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సుదీర్ఘ కాలం నాటి ఇంటి సమస్య పరిష్కరించిన సమాచార హక్కు చట్ట న్యాయ సమన్వయ కమిటీ

### పట్టాను అందజేసిన రాష్ట్ర ,జిల్లా కమిటీ సభ్యులు



రాజమండ్రి (రూరల్) ప్రజా పాలన ప్రతినిధి: సుదీర్ఘ కాలం నాటి ఇంటి సమస్య పరిష్కరించిన సమాచార హక్కు చట్ట న్యాయ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర జిల్లా నేతలు, 2012లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే మంజూరు కాబడిన ధవళేశ్వరం వాంబే గృహాల సముదాయంలో మహిళ లబ్ధిదారుని అయిన పోసుపో సత్యవేణి ఈమెకు తెలియకుండా ఒక అజ్ఞాత వ్యక్తి చేతిలో ఉండిపోయిన ఆ ఇంటి విషయం లో కొంత జాప్యం జరగడం, సమాచార హక్కు చట్ట న్యాయ సమన్వయ కమిటీని సత్యవేణి ఆశ్రయించగా ఆ ఇంటి సమస్యను సంస్థ వారు ఆ ఇంటి పూర్తి వివరాలు సమాచార హక్కు చట్టం 2005 ద్వారా పూర్తి వివరాలు సేకరించి అసలైన లబ్ధిదారునికి అందించి స్వాధీనపరచడం జరిగింది. ఈ పట్టాను గురువారం ఆమెకు సమాచార హక్కు చట్ట న్యాయ సమన్వయ కమిటీ ఏ.పి రాష్ట్ర కోఆర్డినేటర్ చిడిపి స్టాలిన్,రాష్ట్ర లీగల్ అడ్వైజర్ కావూరి సురేష్ కుమార్,రాష్ట్ర యువజన అధ్యక్షులు సిహెచ్ రాంబాబు,తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వై రాజేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి కుడెల్లి రత్నకిషోర్ ,సామాజిక సేవకురాలు యల్లబిల్లి ఝాన్సీ ,నగర కమిటీ సభ్యులు అనపర్తి సురేంద్రబాబు, తదితరుల వీరి సమక్షంలో ఆమెకు ఆ ఇంటి వద్ద పట్టా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్యవేణి సంస్థ రాష్ట్ర నాయకులకు,జిల్లా నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## జీఎంసీ బాలయోగి కి ఘనంగా నివాళు లర్పించిన పిగన్నవరం తెలుగుదేశం నాయకులు



పి గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి : జి.ఎం.సి.బాలయోగి వర్ధంతి సందర్భంగా అమలాపురం బాలయోగి ఘాట్ వద్ద గంటి హరీష్ మాధుర్ ఆధ్వర్యంలో పిగన్నవరం తెలుగుదేశం నాయకులు ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కోనసీమకు బాలయోగి చేసిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. బాలయోగి జీవించి ఉంటే కోనసీమ ను దేశంలోనే అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దే వారిని కానీ ఆయన లేని లోటు మరే నాయకుడు పూడ్చలేరని, ఆయన సేవలు మరువలేనివి అని ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం మండలం ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు మరియు అమలాపురం పార్లమెంటరీ జిల్లా తెలుగుదేశం పార్టీ మెయిన్ కమిటీ సెక్రెటరీ పడాల వెంకటేశ్వర్ రావు (సూపర్) పి.గన్నవరం మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కేదాసి చిన్న అమలాపురం పార్లమెంటరీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మందపాటి అనితాకిరణ్ పోతవరం గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు తోట రామకృష్ణ (ఆర్ కె )గూటం%అ% శ్రీనివాసరావు వారా గణేష్ కొప్పిశెట్టి సతీష్ మరియు బాలయోగి అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీ మోహన్



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి03:బాపులపాడు మండలం పెరికీడు వద్ద నవరత్నాలు పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా కొయ్యూరు , పెరికీడు సుమారు 343 ఇళ్ల పట్టాలు పంపణీ చేసిన ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్, రోడ్డు కార్పొరేషన్ ఛైర్మన్ కనుమూరి సుబ్బరాజు (రాజాబాబు) ఇళ్ల పట్టాలు తీసుకున్న లబ్ధిదారుల అందరూ ఎమ్మెల్యే వంశీ గారికి సీఎం జగన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో పి ప్రసాద్ , తహశీల్దార్ బాలకిరణ్ , ఎంపీపీ యరగొర్ల నగేష్ , జడ్పీటీసీ కొమరవల్లి గంగా భవానీ , సర్పంచ్ జాన్ ప్రకాష్ , వైస్ ఎంపీపీ పందు రాణీ , వైకాపా మండల అధ్యక్షుడు నక్కా గాంధీ ,పలువురు ఎంపీటీసీలు , సర్పంచులు పలువురు నాయకులు, అధికారులు సచివాలయంసిబ్బంది , వాలంటీర్లు పాల్గొన్నారు


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 1,000/- |
| 2. గోగులమూడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 3. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 4. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు
ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
Cell No. 9110795033
మా అకౌంట్ వివరాలు :

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**శుక్రవారం 04, మార్చి 2022**


## అన్యాయ యుద్ధం, అనుకూల పరిణామాలు

మాతో ఉన్నారా సరే, లేదంటే టెర్రరిస్టులతో ఉన్నట్టే- అని జార్జి బుష్ జూనియర్ 2001లో మహాభవనాల జంట విధ్వంసానికీ, ఆఫ్ఘనిస్తాన్ మీద దాడికి మధ్య అన్నారు. ఈ వ్యక్తీకరణ ఆయన సొంతమేమీ కాదు, బైబిల్‌లో దేవపుత్రుడే ఆ మాట అన్నాడు, ఎందరెందరో రచయితలు, నాయకులు, తాత్వికులు గతంలో ఆ మాటలన్నారు. దాదాపు అదే సమయంలో హిల్లరీ క్లింటన్ కూడా కొంచెం అటూ ఇటూగా అదే మాట అన్నారు. అయినా, ఆ మాటకు కాపీరైటు, పేటెంటు అన్నీ బుష్ దొరగారికే దక్కాయి. అమెరికాలో రిపబ్లికన్లు, డెమొక్రాట్లూ అంతిమ పరిశీలనలో ఒకటే అయినా, వారి మధ్య ఉన్న చిన్న చిన్న తేడాలలో వాచాలత్వం ఒకటి. అమెరికన్ రిపబ్లికన్ల కంటె, డొనాల్డ్ ట్రంపు కంటె కూడా పరమ నాటు మనిషి ఎవరైనా ఉన్నారా అంటే, ఆయన పేరు వ్లాదిమీర్ పుతిన్. రష్యాకు చిరకాలపు అధ్యక్షుడు. అందరికంటె, ట్రంపుకు ఆత్మీయంగా నిలిచినవాడు కూడా అతనే. ట్రంపును మొదట గెలిపించింది పుతినే అన్న చర్చ తెలిసిందే కదా, రెండోసారి కూడా గెలిపించాలని చూశారు కానీ విధి వక్రించింది. (నరేంద్రమోదీ కూడా ట్రంపు గెలవాలని ఆశించి కొంత మాటసాయం చేయడం గురించి ఇక్కడ పెద్దగా చెప్పుకోనక్కరలేదు, ముగ్గురూ ముగ్గురికి అభిమానులే అన్న నిర్ధారణ మరీ అన్యాయమైంది అవుతుందేమో?) నా వైపు ఉండండి అని పుతిన్ ఎవరినీ అభ్యర్థించలేదు. మిత్రుడూ శత్రువూ అనే వర్గీకరణ ఏదీ చేయలేదు. నేను ఓ దేశం మీద దాడి చేస్తున్నాను, అడ్డం వచ్చారంటే ఖబడ్దార్ అన్నాడు. అణ్వాయుధాలను యుద్ధనౌకల మీద ఝళిపిస్తూ ప్రపంచానికి గుబులు పుట్టిస్తున్నాడు. ఇంత సుతిమెత్తటి సున్నితమైన దేశాధినేత, రెండవ రాకడ జరుగుతున్న రష్యన్ సామ్రాజ్యవాదానికి ప్రతినిధిగా ఇప్పుడు జెండా ఎగరేస్తున్నాడు. కొత్తా దేవుడండీ. ఇటువంటి జబర్దస్తీ జరుగుతుండగా, ఎవరి పక్కన ఉండాలో ఎంచుకోవడం కష్టమే. అలీనవిధానం అంటే గోడమీద పిల్లి వాటం కాదు. పెద్ద పెద్ద దేశాలకు తోకలుగా మారకుండా, సొంత అస్తిత్వాన్ని నిలుపుకోవాలనుకునే దేశాల ఉద్యమం అది. కానీ, బలహీనుల మీద బలవంతుడు దాడి చేస్తుంటే తటస్థంగా ఉంటాననడం అలీనవాదం కాదు. ఈ సందర్భంలో తటస్థత అంటే బలవంతుడి పక్షాన నిలవడమే. అందుకే, ఇండియా చేసిన గైర్హాజరీని రష్యా మెచ్చుకున్నది. భారత్ విధానాన్ని అమెరికా కూడా 'అర్థం' చేసుకున్నది. అమెరికా జేబులో ఉన్నదనుకున్న పాకిస్థానే తటస్థత పేరుతో రష్యా వైపు మొగ్గుతుండగా, భారత్‌ను అమెరికా ఎట్లా తప్పుపట్టగలదు? ప్రపంచం అమెరికా, సోవియట్ శిబిరాలుగా ఉండిన ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో, కాంగ్రెస్ తాను సోషలిస్టుగా భ్రమింపజేస్తూ సోవియట్ శిబిరం వైపు మొగ్గు చూపుతుంటే, భారతీయ జనతాపార్టీ పూర్వ రూపం జనసంఘ్ అమెరికా అనుయాయిగా ఉండేది. సోవియట్ యూనియన్ విచ్ఛిత్తి, మొదటి గల్ఫ్ యుద్ధమూ ఒకేసారి జరిగాయి. అదే సమయంలో, మన ఆర్థిక విధానాలూ మారిపోయాయి. మొదటి గల్ఫ్ యుద్ధంలో కానీ, రెండో గల్ఫ్ యుద్ధంలో కానీ, భారత్ అంతర్జాతీయవేదికల మీద అసమ్మతిని ప్రకటించింది లేదు. కశ్మీర్ విషయంలో ఉక్రెయిన్ వైఖరిని ప్రస్తావించి, ఆ దేశానికి భారత్ మద్దతు ఇవ్వకూడదు అని కొందరు వాదిస్తున్నారు కానీ, అదే ప్రమాణమైతే, కశ్మీర్ వివాదంలో భారత్ వైఖరికి మద్దతుగా నిలిచినవాడు సద్దాం హుస్సేన్. అతనికి మాత్రం భారత్ ఏమాత్రం కృతజ్ఞత చూపింది? అతన్ని ఉరితీసినప్పుడు దురదృష్టకరమనడం తప్ప? ఇరాక్ విషయంలోనే కాదు, ఆఫ్ఘనిస్తాన్, లిబియా, సిరియా, ఇరాన్ దేశాలపై యుద్ధాలూ, ఆంక్షలూ ముసిరినప్పుడు, ఎక్కడా అభ్యంతరం చెప్పిన దేశం కాదు భారత్. వీటిలో చాలా వరకు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో తీసుకున్న వైఖరులే కాబట్టి, ఇప్పుడు నరేంద్రమోదీ చేసినది కొత్త తప్పూ కాదు, కొత్త ఒప్పూ కాదు. కాకపోతే, గల్ఫ్ నుంచి పెద్దసంఖ్యలో భారతీయులను సురక్షితంగా స్వదేశం రప్పించడానికి అప్పటి కేంద్రప్రభుత్వాలు ఎంతో శ్రద్ధ తీసుకున్నాయి. యుద్ధం రానున్న దేశాల ప్రభుత్వాలూ సహకరించాయి. ఇప్పుడేమిటో, బాధిత దేశమూ సాయపడలేకపోతోంది, దాడి చేసే దేశమూ దయచూపలేకపోతోంది. ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో ఈ పరిస్థితిని ఎంతగా ఉపయోగించాలనుకుంటున్నా, నరేంద్రమోదీకి పరిస్థితులు అనుకూలించడం లేదు. అమెరికా ప్రోత్సాహంతో చైనాతో ఢీ కొట్టడానికి కూడా సిద్ధపడి, ఇప్పుడేమో చైనా బలపరుస్తున్న రష్యాకు, అదిన్నీ అమెరికా ప్రయోజనాలకు భంగకారి అయిన దాడికి పరోక్షంగా మద్దతు ఇవ్వవలసి రావడం విధి వైపరీత్యమే. ఉక్రెయిన్ భారతదేశానికి చాలా కావలసిన దేశమే. ఆ దేశం నుంచి, ఆ దేశం ద్వారా మనకు చాలా దిగుమతులున్నాయి. మన దేశం నుంచి వెళ్లి విద్యార్థులు వైద్యవిద్య చదువుకోవడం ఆ దేశానికి మంచి వ్యాపారం. సోవియట్ యూనియన్ విభాగం తరువాత, ఆయా దేశాలలో చాలా మార్పులు జరిగాయి. వ్యవస్థలు మారాయి, అంతరాలు పెరిగాయి, కొత్త సంస్కృతి కొత్త రుగ్మతలను తెచ్చింది. రష్యాలో మాఫియా, శరీర వ్యాపారం, చైల్డ్ పోర్నోగ్రఫీ పెరిగినట్టే, తక్కిన మాజీ రిపబ్లిక్‌లలోనూ శాయశక్తులా ఏవో దుర్మార్గాలు పెరిగాయి. దుబాయితో సహా పర్యాటక ఆకర్షణలున్న గల్ఫ్ దేశాలలో అనేక మంది ఉక్రెయిన్ అమ్మాయిలు లైంగిక సేవలు అందించే వృత్తుల్లో కనిపిస్తారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయనేతలు అనేకులు గల్ఫ్ దేశాలకు ఎందుకు వెడతారో బహిరంగ రహస్యమే.

నేపాల్ మాదిరిగా భారత్ కూడా ఉక్రెయిన్‌కు మద్దతు ఇస్తే, ఒక సైద్ధాంతిక ప్రాతిపదిక మీద మాత్రమే ఇవ్వాలి. చిన్న దేశంమీద పెద్ద దేశం, చర్చల ద్వారా కాకుండా దౌర్జన్యాన్ని ఆశ్రయించి, మొదట దాడి చేయడం అన్న కారణంతో చేయాలి. అటువంటి సూత్రబద్ధ వైఖరి గతంలో కూడా లేదన్నసంగతి చూశాము. ఇప్పుడు కొత్తగా ఆ వైఖరి తీసుకోవడం వల్ల, ఆసియా, ఐరోపా ఖండాలలో రూపొందుతున్న సరికొత్త భద్రతా చిత్రపటం మీద భారత్ ఏకాకి అవుతుంది. రష్యా మీదకు ఉక్రెయిన్‌ను ఎగదోసిన అమెరికాయే రంగంలోకి దిగడానికి సంశయించే పరిస్థితి ఉంటే, రేపు చైనాతో ఏదైనా సమస్య వస్తే, మన తరఫున మాట్లాడేవాడు కూడా లేకుండా పోతారు. అందుకే, ఒకనాడు ప్రారంభించి, తరువాత నిర్ద్రాణం చేయతలపెట్టిన బ్రెజిల్, రష్యా, చైనా, ఇండియా, దక్షిణాఫ్రికా కూటమి స్ఫూర్తికి కొంత ప్రాణం పోశారు. ఈ మధ్య కాలంలో హడావుడి చేస్తున్న ఇండో పసిఫిక్ ప్రాంత భద్రతా కూటములు, ప్రయత్నాలు ప్రస్తుతానికి అటకెక్కవలసిందేనేమో? భద్రతావ్యూహాత్మక కారణాలతో అనివార్యమైన దాడి చేయడం సహేతుకమే అని వాదిస్తున్న రష్యా, రేపు భారత్‌కు కానీ, చైనాకు కానీ అటువంటి సదుపాయాన్ని అనుమతిస్తుందా అన్నది సందేహమే. ఆ పరిస్థితి వచ్చినప్పుడు, రష్యా అమెరికా కలసి తమ ప్రయోజనాల రీత్యా అంచనాలు వేసుకుంటాయి కాబోలు. అప్పుడు మరొక సంక్షోభం వచ్చి, మరొక పునరేకీకరణ అవసరం కావచ్చు. మూడు దశాబ్దాలుగా తూర్పు యూరప్‌ను కొద్దికొద్దిగా కొరుక్కుతింటున్న అమెరికాకు ఇప్పుడు బ్రేక్ పడింది. రష్యాతోను, చైనాతోనూ కలసి ప్రపంచాన్ని పంచుకోవలసిందే కానీ ఏకఛత్రాధిపత్యం కుదరదని ప్రస్తుత పరిణామాలు సూచిస్తున్నాయి. అది మంచిదే కదా? ఏకధ్రువ ప్రపంచం కంటె, ఇద్దరు ముగ్గురు దొరల ప్రపంచంలో, బలహీనులకు కాస్త వెసులుబాటు ఉంటుంది. అన్నిటికంటె, సానుకూల పరిణామం, ఈ యుద్ధంలో అంతర్జాతీయ ఉగ్రవాదం అనే భూతం లేదు. గత రెండు దశాబ్దాలుగా ప్రపంచంలో జరిగిన యుద్ధాలు, పోరాటాలు అన్నీ ఇస్లామిక్ ఉగ్రవాదం చుట్టూ తిరిగాయి. ఇది ఒకే మతానికి చెందిన రెండు దేశాల మధ్య పోరు. సెక్యులర్ యుద్ధం ఇది. అంతర్జాతీయ ఉగ్రవాదం బూచితో, దేశదేశాలలో విస్తరిస్తున్న మెజారిటేరియన్ తీవ్రజాతీయవాదానికి ఈ పరిణామం విఘాతం కలిగించవచ్చు. కనీసం అంతర్జాతీయ ప్రోత్సాహం తగ్గిపోవచ్చు. భారత్ వంటి దేశాలలో ఇది సానుకూల పరిణామాలకు దోహదం చేయవచ్చు. నయా నాజీవాదులు అని ఉక్రెయిన్ పాలకులను పుతిన్ అంటున్నాడు కానీ, అతని ఇటీవలి ప్రసంగాలు వింటుంటే, పూర్వపు రష్యా సామ్రాజ్యాన్ని తిరిగి స్థాపించడానికి అతి మితవాద జాతీయవాదాన్ని తప్పక ఆశ్రయిస్తాడనిపిస్తోంది. కాకపోతే, దాని ప్రాతిపదిక మతం కాదు. మునుపటి యుద్ధాల కాలంలో సామాజిక మాధ్యమాలు పెద్దగా లేకపోవడం వల్ల, అందరికీ వైఖరులు తీసుకోవలసిన అవసరం లేకపోయేది. ఇప్పుడు ఉక్రెయిన్ మీద రష్యా దాడి మీద మాట్లాడవలసిన అవసరం వచ్చిపడింది. మీడియా చూస్తేనేమో, పశ్చిమ దేశాల వార్తాసంస్థలు గుమ్మరించే సమాచారంతో స్పందనలను రూపొందించుకుంటోంది. రష్యాకేమో గ్లోబల్ మీడియాను ప్రభావితం చేసే శక్తి రాలేదు. గూగుల్, ఫేస్‌బుక్ సహా మనోభావాల వ్యాపారాలు చేసే సంస్థలన్నీ రష్యా వ్యతిరేక వైఖరి తీసుకున్నాయి. మనం వింటున్నవి, రాస్తున్నవి, చదువుతున్నవి అనేకం, అమెరికా పక్షం రూపొందించి వదిలినవి. సహజ లోకజ్ఞానంతో, ఉద్యమాలు, పఠనం, వివేచన ఆధారంగా కొందరు మంచిచెడ్డలు చెబుతున్నారు కానీ, విపరీత వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇది అంత తొందరగా నిర్ధారణ చేసే అంశం కాదు. యుద్ధ వ్యతిరేకత ఒక్కటే సరిపోదు. అట్లాగే, అమెరికా వ్యతిరేకతా సరిపోదు. సమస్యలోని సంక్లిష్టతను యథాతథంగా గుర్తించడమే చేయవలసిన పని. సాధ్యమైనంత ప్రాప్తకాలజ్ఞత ప్రదర్శించి, తగినంత మనుగడను, భవిష్యత్తును మిగుల్చుకోవడమే మన వంటి దేశాలు చేయవలసిన పని. మహాశక్తుల ఘర్షణలో తలదూర్చకుండా, వాటి వైరుధ్యాల నుంచి లాభపడడం ఎట్లాగో, ఆ మార్గాన్ని దేశభక్తులైన పాలకులు అనుసరించాలి. మారుతున్న ప్రపంచపటం చూడండి. ఒకనాటి రవి అస్తమించని సామ్రాజ్యం ఒక చిన్న ఐరోపా రాజ్యంగా మారడాన్ని చూశాము. ప్రపంచాన్ని గడగడలాడించిన అమెరికా రానున్న దశాబ్దాలలో ఒకానొక అగ్రరాజ్యంగా మాత్రమే, కోరలు తీసిన పాములా మారిపోవడం చూస్తామేమో?

# పట్టుదలతోనే రాష్ట్రానికి జలసిరులు!



కృష్ణాజలాలపై ప్రస్తుతం ట్రిబ్యునల్-2 ముందు జరుగుతున్న వాదనలలో ట్రిబ్యునల్-1 వివిధ ప్రాజెక్టులకు చేసిన నికరజలాల కేటాయింపులలో మార్పులు, అలాగే ట్రిబ్యునల్-2 2013లో అప్పటి మూడు రాష్ట్రాలకు 65 శాతం, 50 శాతం లభ్యత వరకు ఉన్న మిగులు జలాల కేటాయింపులలో కూడా మార్పులు సాధ్యం కాకపోవచ్చని కొంతమంది నిపుణుల అభిప్రాయం. అందుకని బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన కారీవోవర్ నిల్వ (ఈ కేటాయింపు తదుపరి సమీక్ష వరకు మాత్రమే అని నిబంధన ఉంది), అలాగే నీటి ఆవిరి నష్టాల పరిమాణాలని మార్పు చేయాలని ప్రతిపాదనలు వినవస్తాయి. నీటి ఆవిరి నష్టాలలో అప్పటి కేటాయింపులకన్న తక్కువ నమోదవుతున్నాయి. తెలంగాణ ఈ రెండు కేటాయింపులపై ప్రస్తుత ట్రిబ్యునల్‌లో మార్పు కోసం వాదిస్తోంది. తెలంగాణాను మినహాయిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఆ వాదనలు అభిలషణీయం కావు. ఎందుకో పరిశీలిద్దాం. బచావత్ ట్రిబ్యునల్ చేసిన రెండు కేటాయింపులపై కర్ణాటక మహారాష్ట్రలు తుది నివేదిక తర్వాత కూడా సంశయం వెలిబుచ్చి, రెండవ ట్రిబ్యునల్‌లో వాటిని సవరించమని కోరాయి. వాటిలో ఒకటి: 150 టీఎంసీల కారీవోవర్ నిలువ కాగా, రెండవది: శ్రీశైలం రిజర్వాయర్ నీటి ఆవిరి నష్టంగా 33 టీఎంసీలను కేటాయించడం. కారీవోవర్ నిలువ కేటాయింపు కోసం నాగార్జున సాగర్, శ్రీశైలం రిజర్వాయర్లను కలిపి ఉమ్మడిగా పరిగణించారు. ఈ పరిమాణం నీటి నిలువ పంట సమయం ఆఖరులో ఉంచవలసిందిగా పరిగణిస్తారు. ఈ నిలువ వేసవి నెలల తాగు నీటి అవసరాలకి, తదుపరి మొదటి పంట మొదటి కొద్ది రోజుల వినియోగానికి కలిపి ఉపయోగించాలి. తుది నివేదిక ప్రకటించేలోపు ట్రిబ్యునల్ ఆ రెండు రాష్ట్రాల అభ్యంతరాలను నమోదు చేసింది. అయినప్పటికీ ఎందుకు ఆ కేటాయింపులు ఆంధ్రప్రదేశ్‌కి అవసరమో విపులంగానే వివరించింది. కారీవోవర్ స్టోరేజ్ కోసం నాగార్జునసాగర్ డాంకి క్రెస్ట్ గేట్లు అమర్చటానికి కూడా అనుమతి లభించింది. ఈ కారీవోవర్ నిలువ వరుస గడ్డు సంవత్సరాల్లో దిగువనున్న ఆంధ్రప్రదేశ్‌కి కొంతైనా ఊరటను కలిగిస్తుందని ట్రిబ్యునల్ భావించింది. తదుపరి సమీక్ష వరకు ఈ కారీవోవర్ నిలువ వీలు అనుమతించింది. అలాగే శ్రీశైలం డాం నిర్మాణమే వలదని వాదించినా అది విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు అనీ, అందులో స్వతహా (కంసంప్టివ్) నీటి వాడకం లేదనీ, అంతేగాక కారీవోవర్ నిలువకి కలిసివస్తుందనీ ఆ రిజర్వాయరు లో 33 టీఎంసీల నీటి ఆవిరి నష్టంగా ప్రత్యేకించింది. ఈ కారీవోవర్ నిలువ 75శాతం విశ్వసనీయత లభ్యతగా కాక మిగులు జలాలపరంగా కేటాయించింది. అప్పటి పరిస్థితుల దృష్ట్యా ఈ కేటాయింపు 65శాతంతో లభ్యం కావచ్చని ఒక అంచనా. 75 శాతం విశ్వసనీయత గల నీటిని కారీవోవరుకు కేటాయిస్తే రాష్ట్రాల వాటాల మధ్య సమతుల్యత లోపించి వ్యత్యాసం ఎక్కువవుతుందని భావించి ఇలా చేసి ఉండవచ్చు. రెండవ ట్రిబ్యునల్‌కి వచ్చేసరికి ఆ ట్రిబ్యునల్ మూలసూత్రంగా మొదటి ట్రిబ్యునల్ 75 శాతం విశ్వసనీయత కేటాయింపులను భంగపరచలేదు. కానీ ఏవి కారణాలుగా ఆంధ్రప్రదేశ్‌కి కారీవోవర్ నిలువ అవసరమని మొదటి ట్రిబ్యునల్ భావించిందో ఆ కారణాలు న్యాయమైనవే అని తీర్మానించి మరలా కేటాయింపు 65శాతం లభ్యతలో కొంత (30టీఎంసీలు) మిగుల జలాలలో మిగతాది (120టీఎంసీలు) కేటాయింపులు ప్రతిపాదించింది. ఇప్పుడు తెలంగాణ ప్రస్తుత ట్రిబ్యునల్ ముందు, మారిన పరిస్థితుల ప్రకారం కారీవొవర్ నిలువ పరిమాణాన్ని సవరించి బేసిన్ లోపలి తెలంగాణ ప్రాజెక్టులకి కేటాయించమని కోరింది. ఆంధ్రప్రదేశ్ దీనికి జవాబుగా ఎటువంటి మార్పు అంగీకారయోగ్యం కాదనీ, ఇది ప్రస్తుత విచారణ పరిధిలోకి రాదనీ వాదిస్తోంది. ఈ కేటాయింపు అప్పటి మూడు రాష్ట్రాల వాదనల పరంగా దిగువనున్న ఆంధ్రప్రదేశ్ మిగతా ఇద్దరి కంటే అననుకూల పరిస్థితులలో ఉన్నదనీ తక్కువ ప్రవాహాల సంవత్సరాల్లో వరుసగా నష్టపోకుండా ఈ నిలువ కొంతవరకు నివారించగలదని అభిప్రాయపడి పైరాష్ట్రాల అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఇప్పుడు వారి ప్రమేయం లేకుండా ఈ కేటాయింపుని ఇరు రాష్ట్రాల వివాదంలో పరిష్కరించలేదు. అంతేగాక ఆంధ్రప్రదేశ్ వాదన ప్రకారం ప్రస్తుతం రాష్ట్రం అప్పటి కంటే ఇప్పుడు ఇంకా తక్కువ స్థాయిలో ఉన్నది. ఇప్పుడు పైన రెండు బదులు మూడు అయినాయి, పైగా తెలంగాణా నిర్లక్ష్యంగా నీటిని ఇష్టమొచ్చిన రీతిలో వాడుకుంటోంది. పోలవరం ద్వారా గోదావరి జలాల మళ్ళింపు, పులిచింతల నీటి నిలువ పంట కాలంలో మాత్రమే ఆదుకోవచ్చు. వేసవిలో తాగునీటి కోసం, గోదావరి తొలి వరద రాక ఆలస్యమైనా కృష్ణా డెల్టా ప్రథమ అవసరాలకు ఆంధ్రప్రదేశ్ పై చూపులు చూడవలసిందే. ఏ ప్రాతిపదికన ఈ కేటాయింపు జరిగిందో ఆ ప్రాతిపదిక ఇంకా ప్రబలంగానే ఉంది. పాత ఆంధ్రప్రదేశ్ రెండుగా విభజన చేయబడి రెండు రాష్ట్రాలుగా అవతరించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లు ఉమ్మడి వనరులయ్యాయి. నీటి నిర్వహణ ఒక బోర్డు పరిధిలోకి వెళ్ళింది. ఏ ఒక్క రాష్ట్రానికీ విడిగా ఈ నిలువ మీద యాజమాన్య హక్కులు లేవు. నిలువ ఉపయోగం సంయుక్తంగా మాత్రమే. విడిగా తెలంగాణా ప్రాజెక్టులకి కేటాయించటం అన్యాయమవుతుంది. పైగా ఈ నిలువ రిజర్వాయర్ల నిర్వహణకు సంబంధించినది. రిజర్వాయర్ల నిర్వహణ బోర్డు పరిధిలోనిది. కనుక ఈ నిలువని బోర్డు పరిధిలో ఉంచాలి. ఏ రాష్ట్రానికి విడిగా చెందరాదు. రెండవ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం 65శాతంలో 30టీఎంసీలు లభిస్తాయో లేదో అనుమానం. మిగతా 120టీఎంసీలు ఇంకా అపనమ్మకం కలిగినవి. వరుస గడ్డు సంవత్సరాల్లో కనీస జలాలు ముఖ్యంగా నాగార్జునసాగర్ ఆయకట్టుకు అందాలంటే కారీవోవర్ నిలువ పరిమాణంలో మార్పు లేకుండా బోర్డు ఆధీనంలో ఉంచాలి. నిలువ ఏ విధంగా చేయాలి ఏ రాష్ట్రానికి ఎంతమేర ఉపయోగపడాలి అనేది బోర్డు విచక్షణకి వదిలివేయాలి. బోర్డులో ఇరు రాష్ట్రాల ప్రతినిధులుంటారు. వారి అభిప్రాయాలు స్వీకరించడం జరుగుతుంది. కనుక ఒకరికి తీవ్ర నష్టం కలిగే అవకాశాలు తక్కువ. కాలక్రమేణా కష్టనష్టాలను బోర్డు బేరీజు వేసుకుంటూ నిర్వహణని మెరుగుపరచవచ్చు, సంస్కరించవచ్చు. రెండవ అంశం నీటి ఆవిరి నష్టం. తెలంగాణ ప్రస్తుత ట్రైబ్యునల్ ముందు శ్రీశైలంలో ఆవిరి నష్టానికి కేటాయించిన 33టీఎంసీలు అవసరం లేదనీ 22టీఎంసీలు చాలని 11టీఎంసీలు తమకు కేటాయిచాలని అడుగుతోంది. అలాగే పులిచింతల రిజర్వాయర్లో ఆవిరి నష్టానికి పునఃపంపిణీ చేసిన 9టీఎంసీలు ఎక్కువనీ 4టీఎంసీలు తగినవనీ, మిగిలిన 5టీఎంసీలను తెలంగాణ ప్రాజెక్టులకు కేటాయించమని కోరుతోంది. నీటి ఆవిరి నష్టాన్ని అంతర్జాతీయంగా ధ్రువీకరించిన ప్రమాణాలకనుగుణంగా నిర్ధారించారు. ఆ నష్టం ప్రతి ఏటా ఒకే విధంగా ఉండదు. వాతావరణ ఉష్ణోగ్రతల మూలాన నీటి వేడి, గాలి వేగం, గాలిలో తేమ రిజర్వాయర్లో ఎప్పటికప్పుడుండే నీటి నిలువ, తద్వారా బాక్ వాటర్ల విస్తారం లాంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఏవో కొన్నేళ్ల గణాంకాల ఆధారంగా ఈ పరిమాణాన్ని మార్చటం తగదు. నిర్ధారించిన పరిమాణాలు అనుల్లంఘనీయమైనవి. ఈ కేటాయింపుల మార్పు (ముఖ్యంగా శ్రీశైలం పరంగా) కారీవోవర్ నిలువ పోలికలో లాగ నీటి ఆవిరి నష్టాల పరిమాణాన్ని మిగతా రాష్ట్రాల ప్రమేయం లేకుండా మార్చడం చట్టవిరుద్ధమవుతుంది. ఈ విషయం తెలంగాణకి తెలిసి కూడా అభ్యర్థనలు చేస్తోంది. ఈ కేటాయింపు కూడా ఉమ్మడి ప్రయోజనం కనుక కారీవోవర్ నిలువ లాగ బోర్డు నియంత్రణకి విడిచిపెట్టాలి. అప్పుడప్పుడు రాయలసీమ ప్రాజెక్టులపై శ్రద్ధ ఇంకా పెరగాలనీ కృష్ణా నికర జలాల పునఃపంపిణీ ప్రక్రియ మరొకసారి చేయాలన్న వాదనలు వినవస్తాయి. పునఃపంపిణీకి అవకాశాలు లేవనే చెప్పాలి. గోదావరి జలాల మళ్ళింపు మూలాన మిగలగల 45టీఎంసీలలో తెలంగాణ వాటా అడుగుతోంది. ఈ అభ్యర్థనను ప్రస్తుత ట్రిబ్యునల్ ముందు ఆ రాష్ట్రం ఉంచినా ఆంధ్రప్రదేశ్ ఈ ట్రిబ్యునల్ పరిధిలోకి రాదని వాదిస్తోంది. ఒక రకంగా ఆ 45టీఎంసీలు తగ్గుతాయా లేదా అనేది ఒక అనిశ్చితి. ఏదయినా ట్రిబ్యునల్ తీర్పు తర్వాత ఆ నీటిని ఎట్లా కేటాయింపులు చేయాలని సమీక్ష చేయవచ్చు. రాయలసీమలో ముఖ్యమైన కేటాయింపులు కేసీ కెనాల్‌కి తుంగభద్ర ఎగువ దిగువ కాలువలకి తుంగభద్ర జలాలు, తర్వాత కృష్ణా మిగులు జలాల ఆధారంగా చేపట్టిన హంద్రినీవా, జి.ఎన్.ఎస్.ఎస్, తెలుగు గంగ ఉన్నాయి. ఈ ప్రాజెక్టులకే నీటి లభ్యత ప్రస్తుతానికి సంశయ స్థితిలో ఉంది. అయినా ఈ ప్రాజెక్టులకు అనుసంధానంగా అనేక ఎత్తిపోతల పథకాలను రచించారు. రాయలసీమకున్న తుంగభద్ర జలాలపై కూడా తెలంగాణ గురి పెట్టింది. కేసీ కెనాల్‌కి శ్రీశైలం రిజర్వాయర్నుంచి 10టీఎంసీలు ఇవ్వాలన్న జీవో చట్టవిరుద్ధమని వాదిస్తోంది. ఎస్.ఆర్.బి.సి.కి మళ్ళించిన తిరుగు జలాలను బేసిన్ బయట వాడకం కుదరదని వాదిస్తోంది. వీటన్నిటినీ అధిగమించాలంటే గోదావరి జలాలను పెద్ద ఎత్తున మళ్ళించి ప్రత్యామ్నాయలని ఏర్పరచాలి. ముఖ్యంగా బల్లేపల్లి రిజర్వాయర్ నిర్మాణం, దానినుంచి బనకచెర్ల రెగ్యులేటర్ వరకు కాలువలు సొరంగాలు, పంపింగ్ వ్యవస్థలు రూపొందించి అతివేగంగా నిర్మించడం అవసరం. తెలంగాణ లక్ష కోట్ల రూపాయల వ్యయంతో కాళేశ్వరం లిఫ్ట్ స్కీముని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోంది. గత రెండేళ్లగా పాక్షిక ప్రయోజనాలను అనుభవిస్తోంది. అటువంటి నిబద్ధత, పట్టుదల, ఉత్సాహం ఆంధ్రలో కూడా అవసరం. దురదృష్టవశాత్తు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఇబ్బడిముబ్బడిగా ఉన్నాయి. జరుగుతున్న ప్రాజెక్టులకు కూడా పైసలు కరువయ్యాయి. ఈ స్థితి నుంచి బయటపడితేనే ఏ ప్రాజెక్టులయినా అవి రాయలసీమవైనా, లేక కోస్తావైనా ముందుకు వెళతాయి. జలాల కేటాయింపులు ఇటూ అటూ బదిలీలు మార్పులు వలన ఒరిగేదేమీ ఉండదు.

# గొలుసుకట్టు కవితలో..

చూస్తూ చూస్తూ
ఈ యుద్ధాన్ని నేను స్వాగతించలేను
రెండు దేశాల సరిహద్దుల తెర మీద
ఒకరిది అస్తిత్వ ఘోషైతే
ఒకరిది వదులుకోలేని తనం
సామ్రాజ్యవాదం చేతిలో
రిమోట్ కంట్రోల్
ఈ కుటిల బీభత్స దృశ్యాన్ని
ఆస్వాదించలేను

చరిత్రను స్పృశించినపుడల్లా
రాలిపడిన నెమలీకల కన్నా
జారిపడిన నెత్తుటి మరకలే ఎక్కువ
చూస్తూ చూస్తూ
ఈ యుద్ధాన్ని నేను కీర్తించలేను
ఊరేగుతున్న శవాల మధ్య
చేతులు తెగి కాళ్ళు నుజ్జు నుజ్జయి
ఆక్రందించే రక్తపు ముద్దలా

నన్ను నేను ఊహించుకోలేను

ప్రపంచమిప్పుడో
గొలుసు కట్టు కవిత కదా!
ఎక్కడ ఏ రెండు వాక్యాలు ఘర్షణ పడ్డా
అది మొత్తానికి మొత్తంగా
కవిత్వాన్నే దెబ్బతీస్తుంది


చూస్తూండు ఇప్పుడీ యుద్ధం
రేపు కొత్త ఎమ్మార్పీయై
ప్రతి మెడకూ చుట్టుకుంటుంది
ఎక్కడో రెక్కలు విప్పుకున్న యుద్ధం
ప్రపంచం ముంగిట చమురు మంటై
అంటుకుంటుంది
అనాథలైన పసితనాలు
ప్రపంచ ముఖద్వారం ముందు

గుప్పెడు ప్రేమ కోసం
జోలె పట్టుకుని నిలబడతాయి

లేత కళ్ళ నిండా సుడులు తిరిగే ప్రశ్నలు
మనందర్నీ ఉరి కంబానికి వేలాడదీస్తాయి
సగం సగం శిథిలమైన అవయవాలతో
ఇళ్లన్నీ
నిన్నటి పాటల్ని తలుచుకుంటూ
వెక్కుతుంటాయి

తుపాకులు ఒకళ్ళనొకరు
కౌగిలించుకుని
వ్యూహాలు కరచాలనాలు చేసుకునే వేళకు
శకలాలు శకలాలుగా
నిన్నటి ఆశలూ కలలూ

ఇక యుద్ధానంతర నిశ్శబ్దం..



అది యుద్ధం కన్నా భయంకరం
ఇప్పుడిప్పుడే
కోలుకుంటున్న దేహం మీద
ఈ యుద్ధగాయాన్ని మోస్తూ నడవలేను!

- సాంబమూర్తి లండ

# నేడే 'జాతీయ మహిళా పార్లమెంట్' ..

## ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వేదిక సిద్ధం
## హాజరుకానున్న మహిళా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

గుంటూరు బ్యూరో :ప్రజాపాలన :మహిళల్లో స్ఫూర్తిని నింపేందుకు జాతీయ మహిళా కమిషన్ సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో ' జాతీయ మహిళా పార్లమెంట్' శుక్రవారం జరగనుంది. గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా మహిళా పార్లమెంట్ నమూనాను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసి రెడ్డి పద్మ ఇప్పటికే వెల్లడించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ అధ్యక్షతన ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పాముల పుష్పశ్రీ వాణి , మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత, హోం, విపత్తుల శాఖ మంత్రి వేకతోటి సుచరిత,కాకినాడ ఎంపీ వంగా గీత, అమలాపురం ఎంపీ చింతా అనూరాధ, ఎమ్మెల్యేలు విడదల రజిని, ఉండవల్లి శ్రీదేవి, ఆర్కే రోజా, ఎమ్మెల్సీలు పోతుల సునీత, టి.కల్పలతతో పాటు వివిధ ప్రభుత్వశాఖల ముఖ్య కార్యదర్శులు, ఏఎన్ యూ వీసీ పి. రాజశేఖర్ పాల్గొనున్నారు. అనంతరం మాక్ మహిళా పార్లమెంట్ జరగనుంది. కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ పార్లమెంట్ స్పీకర్ గా వ్యహరించనుండగా... కమిషన్ సభ్యులు గజ్జల లక్ష్మి, కర్రి జయశ్రీ, బూసి వినీత, షేక్ రుకియాబేగం, గడ్డం ఉమ లు మంత్రులుగా ఉంటారు. వివిధ ఎన్జీవోలు, యూనివర్సిటీ, కళాశాలల నుంచి అధ్యాపక, విద్యార్థులు పార్లమెంటు సభ్యుల పాత్ర పోషిస్తారు. ప్రశ్నోత్తరాలు, వివిధ బిల్లులపై తీర్మానాలు చేయనున్నారు. దాదాపు 500 మంది మహిళలు, యువతులు పాల్గొనే జాతీయ మహిళా పార్లమెంట్ 2022 రాష్ట్రవ్యాప్త ప్రాధాన్యతను సంతరించుకుంది.

చర్చించే ప్రధాన అంశాలివే..

1. ఇప్పటికే ఉన్న చట్టాలను బలోపేతం చేయడం – గృహహింస చట్టం, 125 సీఆర్.పీసీ, పోష్ చట్టం, వివాహ ఆర్డర్ అమలులో వయస్సు పెంపు, దిశ బిల్లు తదితర చట్టాలకు సంబంధించి సిఫార్సు చేసిన అవకాశాలతో లోపాలను పూరించడంపై చర్చించనున్నారు.
2. మహిళలకు ఆర్థిక సహాయాన్ని ప్రోత్సహించడానికి మహిళల ఆర్థిక సాధికారత అంశంపై ప్రధానంగా ఫోకస్ తో చర్చ జరగనుంది.
3. లింగ సాధికారత – అన్ని పాఠ్యాంశాల్లో లింగ సున్నితత్వం/ సమానత్వంతో కూడిన కొత్త విద్యా విధానంపై ఆసక్తికర చర్చ చేయనున్నారు.
4. మహిళలు, బాలికల భద్రత – దిశ యాప్. సైబర్ క్రైమ్ జోక్యం, పోస్కో కోసం అన్ని జిల్లాల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు. అక్రమ రవాణా మరియు ఇతర చర్యలపై పరిశీలనాత్మకంగా చర్చిస్తారు.
5. మహిళల ఆరోగ్యం %డ% శ్రేయస్సు అనేది చివరి ప్రధానాంశంగా చర్చించి ఆయా అజెండాలపై ఫోరమ్ నుండి చర్చ తర్వాత అంశాలవారీగా తీర్మానాలను రూపొందించేందుకు ఐదు మంది సభ్యులతో ఒక కమిటీని నియమించనున్నారు.

వీటన్నిటి తీర్మానాలను నివేదికలుగా రాష్ట్ర మహిళా కమిషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టిలో పెట్టనున్నారు. జాతీయ మహిళా పార్లమెంట్ అనేది కొత్తగా చొరవ చేయాల్సిన ఆవశ్యకతపై దృష్టి సారించేందుకు.. ఇప్పటికే ఉన్న అవకాశాలతో లోపాలను సవరించడం, బాధితులకు సత్వర న్యాయం మరియు నేరస్తులకు శిక్షలు అవసరం మాక్ పార్లమెంట్ తెలియజేస్తుంది. అదేవిధంగా మహిళలు,యువతులో మరింత అవగాహన, ప్రేరణ పొందేందుకు మహిళా పార్లమెంట్ సమర్థవంతమైన వేదికగా నిలుస్తోంది. పార్లమెంటరీ విధానాల పరిచయంతో పాటు, వారు రాజకీయ ప్రక్రియలలో పాల్గొనడానికి ప్రోత్సహమిచ్చినట్లవుతోంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ ప్రజాప్రతినిధులు, న్యాయవ్యవస్థ, పోలీసు,మహిళా శిశుసంక్షేమం, ఆరోగ్యం, విద్య, పంచాయతీరాజ్, సాంఘిక సంక్షేమం, రవాణా, సమాచార మరియు ప్రజా సంబంధాలు, మెప్మా, సెర్ప్, పలు ఉన్నత పాఠశాలల నుండి మహిళలు, యువతులు %డ% విద్యార్థుల భద్రతకు పనిచేస్తున్న ఎన్జీవోలు , కళాశాలలు, విశ్వవిద్యాలయాల ప్రతినిధులు భారీగా పాల్గొనున్నారు.

## హైకోర్టు తీర్పు అమరావతి రైతుల విజయం



పెడన : మూడు రాజధానులు అంటూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి, అమరావతి రైతులను నడిరోడ్డు మీదకు తెచ్చిన వైసీపీ ప్రభుత్వం కోర్టు తీర్పుతో నైనా మొండివైఖరి మారాలి. అమరావతి అభివృద్ధి చేయాలి. రైతులకు న్యాయం చేయాలి. జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల అమరావతి రైతులు గత రెండు సంవత్సరాలుగా ఆందోళన బాట పట్టి, అనేక ఉద్యమాలు చేశారు. రైతులు చేస్తున్న న్యాయబద్ధమైన దీక్షను వక్రీకరిస్తూ ఈ వైసీపీ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు వారి దీక్షలను అపహాస్యం చేస్తూ ఉద్యమస్ఫూర్తిని వక్రీకరిస్తూ దిగజారుడు మాటలు మాట్లాడారు. ఒకానొక దశలో రైతులను పేయిడ్ ఆర్టిస్టులు అంటూ అమరావతి ఉద్యమం పై విషం కక్కారు. మా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారు ఎప్పుడో చెప్పారు. ఆంధ్రుల రాజధాని అమరావతె అని. హైకోర్టు తీర్పును జనసేన పార్టీ స్వాగతిస్తుంది. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం అమరావతి పై తన మొండి వైఖరి విడనాడాలి. జగన్ రెడ్డి కుల వైషమ్యాలకు స్వస్తి పలకాలి. అమరావతి రైతులకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి.

## ఎం.పి.యు.పి స్కూల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి మార్చి3:మొవ్వ మండలంలో నిడుమోలు గ్రామంలో ఎం.పి.యు.పి స్కూల్ ను మరియు వంతెనను పరిశీలిస్తున్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధికారులు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల యోగి 20వ వర్ధంతి సందర్భంగా నివాళులు



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి మార్చి3: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ జి.యం.సి బాల యోగి గారి 20వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ వర్ల కుమార్ రాజా వారితో పాటు నియోజకవర్గ నాయకులు మండల, గ్రామా నాయకులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి పాలనలో నీటిపారుదల రంగం నిర్వీర్యం




గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి03: బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ లో "రైతు గెలవాలి– వ్యవసాయం నిలవాలి" అనే నినాదంతో జరుగుతున్న తెలుగు రైతు రాష్ట్ర వర్క్ షాప్ లో రెండవ రోజు "నీటిపారుదల–వ్యవసాయం" అనే అంశం మీద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొని రైతు ప్రతినిధులకు దిశ,దశ నిర్దేశించారు.

తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 5 ఏళ్లలో 67వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రాష్ట్ర వ్యాప్తంగా 62 ప్రాజెక్టులు చేపట్టి, 23ప్రాజెక్టులు పూర్తి చేసి 32 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసి ఏడు లక్షల ఎకరాలకు నూతన ఆయకట్టు అందించామన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఈ మూడేళ్లలో జలవనరుల ప్రాజెక్టులకు కేవలం తొమ్మిది వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరా ఆయకట్టు కూడా స్థిరీకరించ కుండా నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు.

## రాజకీయ మనుగడ కోసమే విమర్శలు



నరసాపురం, మార్చి 3 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉద్యమం ముసుగులో రాజకీయ మనుగడకోసం నన్ను టార్గెట్ చేస్తున్నారని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు మాట్లాడుతూ నరసాపురం జిల్లా కేంద్రం కావాలని చిత్తశుద్ధితో కోరుకుంటున్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. నరసాపురం పౌరుడిగా, ఎమ్మెల్యేగా గత నెలరోజులుగా పశ్చిమగోదావరి జిల్లాకి నరసాపురం జిల్లా కేంద్రం కావాలని ప్రభుత్వ ప్రతినిధిగా కోరుతున్నామని అన్నారు. భౌగోళికంగా భీమవరాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించడం జరిగిందని నరసాపురంను జిల్లాకేంద్రం చేయడం కోసం ప్రభుత్వానికి ఒక సమగ్ర నివేదికను పార్టీ నాయకులందరూ కలసి ముఖ్యమంత్రికి అందించామని దానికోసం చిత్త శుద్ధితో ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. నరసాపురంలో అఖిలపక్షం చేస్తున్న నిరసనలు ప్రభుత్వం దృష్టిలో ఉందని జిల్లాకేంద్రం కోసం జె.ఏ.సి పోరాటం చేసినా చేయకపోయినా తాను ఎల్లప్పుడూ నరసాపురం అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పీడీ రాజు, ఏఎంసీ చైర్మన్ కొల్లాబత్తుల రవికుమార్, బర్రి శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, వైకేయస్, చాగంటి సత్యనారాయణ, జాన్ కెనడి, కామన నాగిని బుజ్జి, భూసారపు జయప్రకాష్, దొంగ మురళికృష్ణ, బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాబ్జి, కావలి నాని, బులిమస్తాన్, కడలి రాంబాబు, రేవు రాంబాబు, జేవీఆర్, తిరుమాని నాగరాజు, బొంతు రాజశేఖర్, గుబ్బల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలల ఆరోగ్యమే దేశానికి సౌభాగ్యం..
## గన్నవరం మండల వైద్యాధికారి డాక్టర్ సంధ్య



గన్నవరం ప్రజా పాలన ప్రతినిధిమార్చి 03:గన్నవరం మండలంలోని ముస్తాబాద్ గ్రామంలో ఉన్న నవభారత్ హైస్కూల్ నందు ఈరోజు నులి పురుగులు నివారణకు ట్యాబ్లెట్లను విద్యార్థులకు అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా డాక్టర్ సంధ్య మాట్లాడుతూ ఈ పథకం వల్ల పిల్లల్లో రక్తహీనతను నియంత్రించడం, పోషకాహార ఉపయోగితను, అదేవిధంగా వ్యాధి నిరోధకతను మెరుగుపరచడం, పని సామర్థ్యాన్ని పెంచి జీవనభృతి అవకాశాన్ని పెంచుతుందని సంక్రమణ క్రమాన్ని తుంచివేసి సమాజంలో నులిపురుగుల వ్యాప్తిని నిరోధిస్తుంది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం ఈ నెల రెండు నుండి అయిదువ తేదీ వరకు కొనసాగుతుందని ఒకటివ సంవత్సరం నుండి పందొమ్మిది సంవత్సరాల మధ్య ఉన్న వారందరూ ఈ ట్యాబ్లెట్లను తీసుకోవాలని కోరారు అంతేగాకుండా బహిరంగ ప్రదేశాల్లో మల మూత్ర విసర్జన చేయరాదని , భోజనానికి ముందు , తర్వాత చేతులను శుభ్రంగా సబ్బుతో కడుగు కోవాలని సూచించారు పరిశుభ్రతను పాటిస్తూ పూర్తి ఆరోగ్యవంతులుగా ఉంటారని పిల్లలకు సూచించారు .ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం టి విజయ ,ఆశ వర్కర్ శివమ్మ ,నవ భారత్ స్కూల్ కరస్పాండెంట్ షేక్ జకీరా సుల్తానా ప్రధానోపాధ్యాయులు షేక్ ఇమామ్ పాల్గొన్నారు.

## రాజధాని అమరావతి పై హైకోర్టు తీర్పు హర్షణీయం. షేక్ ముజాహిద్



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వ్యవహారంలో వైసీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన సీఆర్డీఏ రద్దు చట్టం, పాలనా వికేంద్రీకరణ చట్టాలను సవాలు చేస్తూ రాజధాని ప్రాంత రైతులు... దాఖలు చేసిన వ్యాజ్యాల పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ డి.వి. ఎస్. ఎస్. సోమయాజులు, జస్టిస్ ఎం సత్యనారాయణ మూర్తి తో కూడిన త్రిసభ్య ధర్మాసనం నేడు రైతులకు అనుకూలంగా తీర్పునివ్వడం హర్షనీయమని, హైకోర్టు తీర్పు జగన్ సర్కారుకు చెంప పెట్టు అని లితెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ముజాహిద్‌లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాడు అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్ష నేతగా ఉన్న వై.ఎస్. జగన్ అమరావతి రాజధాని అని అంగీకరించి నేడు గద్దెనెక్కిన తర్వాత టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు గారికి ఎక్కడ పేరు వస్తుందోనని అసూయతో వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులుగా చేశారని దుయ్యబట్టారు. అమరావతే తమ రాజధాని అని ఆ ప్రాంత రైతులు మొక్కవోని మనోధైర్యంతో 806 రోజులు చేపట్టిన దీక్ష ఫలించిందన్నారు. నాడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నారా చంద్రబాబునాయుడు గారు 10 వేల కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు గారి పై నమ్మకంతో రైతులు రాజధాని కోసం 30 వేల ఎకరాల భూమిని ఇచ్చారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఏపీకి అమరావతే ఏకైక రాజధాని అని ప్రపంచానికి గుర్తుచేస్తూ... అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవ రాజధాని అమరావతి అని గ్రహించి మూడు ముక్కలాట కు స్వస్తి పలకాలని సూచించారు. హైకోర్టు తీర్పుతో న్యాయం, ధర్మం గెలిచిందని, అమరావతి ఎస్సి రైతుల పై ఎస్సీ కేసులు బనాయించిన హీన చరిత్ర జగన్ దన్నారు . రైతుల తిరుపతి పాదయాత్ర కు ఎన్నో అడ్డంకులు కల్పించిన సర్కారు చివరికి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రైతుల కే దక్కిందని గుర్తు చేశారు. హైకోర్టు తీర్పు మేరకు రాజధాని మాస్టర్ ప్లాన్ అమలు తో పాటు, భూ సమీకరణ పథకం కింద భూములిచ్చిన రైతులకు ప్లాట్లు ఇచ్చి అభివృద్ధి చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పేదల ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం పూర్తి సహకారం
## అందిస్తుంది ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



నందిగామ మార్చి 3 ప్రజాపాలన ప్రతినిధి: మండలం లోని పెద్దవరం గ్రామంలో నవరత్నాలు – పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీలో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులను శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువారం పర్య వేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సొంత ఇల్లు అనేది పేదలందరికీ కల అని, ఆ కలను సాకారం చేసే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు , అర్హులైన పేదలందరికీ వారివారి గ్రామాల లోనే ఉచితంగా ఇళ్ల స్థలాలను అందించడంతో పాటు ఇళ్ల నిర్మాణా లకు కూడా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుం దన్నారు. అదేవిధంగా జగనన్న కాలనీలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా ని ధులు కేటాయించి కరెంట్ సదుపాయం, రోడ్ల నిర్మా ణం, మంచినీటి సదుపాయం ,డ్రైనేజీ వ్యవస్థలను కూడా ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగ నూ రు కొండారెడ్డి , జడ్పీటీసీ గాదెల బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు
## అందిస్తున్న సామినేని వెంకటకృష్ణప్రసాద్



జగ్గయ్యపేట మార్చి3 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం నికి చెందిన కుమ్మరి వరుణ్ కు 25,000మరియు కుం చవరపు సత్యం గారికి 25,000 రూపాయలు ముఖ్య మంత్రి సహయనిధి ద్వారా మంజూరైన చెక్కును వైసీ పీ నాయకులు సామినేని వెంకటకృష్ణప్రసాద్ మరి యు పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘ వేంద్రరావు అందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్,హఫీజున్నిసా, మున్సి పల్ వైసిపి కౌన్సిలర్లు,పట్టణ అధ్యక్షులు చౌడవరపు జగదీష్,పట్టణ వైసీపీ నాయకులు తదితరులు పా ల్గొన్నారు.

## సయ్యద్ ఖాసిం కుటుంబ సభ్యులకు మాజీ
## శాసన సభ్యురాలుతంగిరాల సౌమ్య పరామర్శ



నందిగామ మార్చి 3 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోజానకి రామయ్య కాలనీ నందు గురువారం నాడు ఉదయం ఇటీవల గుండెపోటుతో మరణించిన స య్యద్ ఖాసిం మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని మాజీ శాసనస భ్యురాలుతం గిరాల సౌమ్య తెలిపారు ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు ఏ చూరి రాముతదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యటన ముగించుకుని గోవా బయలుదేరిన
## ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి03:రాష్ట్రంలో నాలుగు రోజుల పర్యటన అనంతరం ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు గురువారం గోవా బయలుదేరి వెళ్లారు. గన్నవరం నుండి ఎయిర్ ఫోర్స్ కి చెందిన ప్రత్యేక విమానంలో గోవా బయలుదేరిన ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కి రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావులు వీడ్కోలు చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత భార్గవ, విజయవాడ నగర పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా, డీసీపీ హర్షవర్ధన్ రాజు, జిల్లా కలెక్టర్ జె నివాస్ , ప్రోటోకాల్ డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ ఎం.బి.వి.శర్మ, నూజివీడు ఆర్డీఓ కె.రాజ్యలక్ష్మి , ఎయిర్పోర్ట్ అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఎల్ఐసిలో వాటాలను ఉపసంహరించుకోవడాన్ని
## వ్యతిరేకిస్తూ గుడివాడ జీవిత బీమా సంస్థ ఉద్యోగులు
## కార్యాలయం ముందు నిరసన ధర్నా




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 03:ఎల్ఐసిలో ప్రభుత్వం వాటాలను ఉపసంహరించుకోవడాని నిరసిస్తూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గుడివాడ మందపాడు లోని ఎల్ఐసి కార్యాలయం ముందు ఉద్యోగులు కొవ్వొత్తులతో నిరసన నిర్వహించారు. ప్రభుత్వం ఎల్ఐసి నుండి వాటాలను ఉపసంహరించుకోవడమే కాకుండా 20 శాతం ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇవ్వడం దారుణమని యూనియన్ డివిజన్ సహాయ కార్యదర్శి లగిశెట్టి ఆనంద్ అన్నారు. ప్రభుత్వం దేశీయ పొదుపు ను విదేశీ పరం చేసేందుకు ప్రయత్నిస్తోందని, ప్రజల సొమ్మును స్టాక్మార్కెట్లో పెట్టడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉందని అని ఆనంద ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆనంద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎల్ఐసి బ్రాంచ్ యూనిట్ కార్యదర్శి కె ఎస్ బి పున్నారావు, అధికారులు, ఉద్యోగులు మరియు డెవలప్మెంట్ అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం ఏడు కోట్ల నిధులు కేటాయింపు ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు మార్చ్03( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణం మార్కెట్ యార్డ్ లో గురువారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కిలారి రోశయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ అవసరాల కోసం గ్రామీణ ప్రాంతలలోని అంతర్గత రోడ్ల నిర్మాణం కొరకు పొన్నూరు నియోజకవర్గానికి ఏడు కోట్ల 35 లక్షల నిధులు కేటాయించిందన ఈ సమావేశంలో తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరి వలన అంతర్గత రోడ్లు లేక రైతన్నలు ఇబ్బందులు పడ్డారని అన్నారు . రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అందుకు నిదర్శనమే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రానున్న కొద్ది రోజులలో అంతర్గత రోడ్లను నిర్మిస్తామని పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి పాలకమండలి నిరంతరం కృషి చేయాలని ఆయన ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బోనీ గల వేణు ప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### రోటరీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత బ్యూటీ పార్లర్ శిక్షణ:

### ప్రముఖనిపుణురాలు డి.విజయలక్ష్మిచే 30రోజుల శిక్షణ

చీరాల : రోటరీక్లబ్ ఆఫ్ చీరాల, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చీరాల ల, సంయుక్త ఆధ్వర్యంలో, 30 రోజులపాటు, మహిళలకు ఉచిత బ్యూటీపార్లర్ శిక్షణ ఉంటుందని, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకటసురేష్, సెక్రటరీ పోలుదాసు.రామకృష్ణలు, ఒక సంయుక్త ప్రకటన లో తెలిపారు. డాక్టర్.ఐ.బాబూరావు పర్యవేక్షణలో, ప్రముఖనిపుణురాలు డి.విజయలక్ష్మి చే, శిక్షణ అందజేయబడుతుందని, శిక్షణ కార్యక్రమం ది.5-3-22 తేదీ,సాయంకాలం 6గంటలకు, రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ కె.ప్రభాకర్ ప్రారంభిస్తారని, కావున చీరాల పరిసర ప్రాంతంలో ఉన్న మహిళలు ఈ అవకాశమును, స్వయం ఉపాధి పొందేందుకు, సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఉక్రెయిన్ విద్యార్థుల కుటుంబాలకు బిజెపి నేతల పరామర్శ



చీరాల : ఉక్రెయిన్ నుండి తిరిగి వచ్చిన విద్యార్థిని యర్ర అఖిలను, చీరాల బిజెపి నాయకులు,వేటపాలెం మండలం, దేశాయిపేటలోని వారి స్వగృహములో కలసి పరామర్శించారు.అలానే నాయినపల్లిలో ఉక్రెయిన్ విద్యార్థి మన్నెం.పృధ్వీరాజ్ తల్లితండ్రులను కలసి, ధైర్యం చెప్పి పరామర్శించారు. పృధ్వీ రాజు ఈరోజు వస్తారని పృధ్వీరాజ్ తల్లితండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి బాపట్ల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకటరమణారావు, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ అరవపల్లి కుమార్, యస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భరణీరావు, చీరాల బీజేపీఅధ్యక్షులు శంకరశెట్టి నాగేశ్వరరావు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు పింజల భరణీరావు, వేటపాలెం మండల అధ్యక్షులు లేళ్ళ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

### ప్రకృతిలో వన్యప్రాణుల పాత్ర ముఖ్యమైనది: ట్రీ పౌండేషన్ జిల్లా సమన్వయకర్త శవనం చంద్రారెడ్డి




వేటపాలెం : ప్రకృతిలో వన్యప్రాణుల పాత్ర ముఖ్యమైనదని ట్రీ పౌండేషన్ జిల్లా సమన్వయకర్త శవనం చంద్రారెడ్డి అన్నారు. వేటపాలెం మండలం లక్ష్మీపురం నర్సరీలో, జీవవైవిధ్యమండలి కోఆర్డినేటర్, ట్రీ పౌండేషన్ జిల్లా సమన్వయకర్త శవనం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో, ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందరరేగా, గిద్దలూరు డివిజన్ ఒంగోలు రేంజ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖ, ట్రీ ఫౌండేషన్ ఇండియాల సంయుక్త ఆధ్వర్యంలో, అవగాహన సదస్సు జరిగింది. మొక్కల విస్తరణ శిక్షణకేంద్రం విశ్రాంత ప్రిన్సిపాల్ అనిత, ఉచితంగా అందజేసిన కొబ్బరి మొక్కలను, ఫ్రీ ఫైర్ స్టేషన్ ప్రతినిధులు ఉపాధి కూలీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు మేస్త్రి రాజమ్మ కోఆర్డినేటర్ ఎం శ్రీరామమూర్తి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ ల అభ్యున్నతికి కృషి చేస్తా : తాళ్ళూరు నవీన్

కావలి మార్చి 3ప్రజాపాలన ప్రతినిధి : అల్లూరు మండలం నార్త్ మోపూరు కు చెందిన తాళ్లూరు నవీన్ కుమార్ కుభారతీయ జనతా పార్టీ ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర పార్టీ ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ చేతులమీదుగా గురువారం నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తాళ్ళూరు నవీన్ కుమార్ మాట్లాడుతూ గత 8 ఏళ్ళు గా పార్టీకోసం చేసిన కృషిని గుర్తించి, నాపై నమ్మకం ఉంచి ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పదవీబాధ్యతలు నాపై ఉంచిన ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్‌కి, జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్‌కి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి సుధాకర్‌కి, అల్లూరు మండల అధ్యక్షులు కన్యాపూరి శ్రీనివాసులు, మోర్చా జిల్లా అధ్యక్షులు దర్శిగుంట వాసుకి మరియు పార్టీ పెద్దలందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని చెప్పారు.

## అంబేడ్కర్ మార్గంలో పయనిద్దాం: ఉపసభాపతి కోన రఘుపతి



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞానమార్గంలో ప్రతి ఒక్కరూ పయనించినప్పుడే అసమానతలు లేని సమ సమాజం ఆవిర్భవిస్తుందని అందుకోసం ఆయన రచనలు ఎంతో ఉపకరిస్తాయని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటి స్పీకర్ కోన రఘుపతి అన్నారు. గురువారం ఉదయం స్థానిక అంబేద్కర్ భవనం ప్రాంగణంలో జెట్టి మోజెస్ సంపూర్ణమ్మ బొడ్డు కమలయ్య అమృతమ్మ జ్ఞాపకార్థం అంబేద్కర్ సేవా సమాజం మాజీ అధ్యక్షుడు జెట్టి జోసఫ్ నిర్మించిన డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ జ్ఞాన మందిరం ను డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ప్రారంభించారు. గేరా మణి భూషణ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో కోన రఘుపతి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ భారత రాజ్యాంగ నిర్మాతగా మేధావిగా ప్రజాస్వామ్య పాలన కి పునాది వేసిన మహనీయుడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు అంబేద్కర్ జ్ఞాన మందిరం నిర్మించిన జెట్టి జోసఫ్ ని అభినందిస్తూ గతంలో తాను అంబేద్కర్ భవన్ కి పుస్తకాలు కొనుగోలు నిమిత్తం పాతిక వేలు విరాళం ఇచ్చానని ఇప్పుడు కూడా అంబేద్కర్ జ్ఞాన మందిరానికి పాతిక వేల రూపాయల విరాళాన్ని పుస్తకాల కొనుగోలు కోసం ఇస్తానని రఘుపతి ప్రకటించారు. బహుజన కెరటాలు వ్యవస్థాపకుడు పల్నాటి శ్రీరాములు మాట్లాడుతూ బాపట్ల జిల్లా కేంద్రంగా అవతరిస్తున్న తరుణంలో అంబేద్కర్ భవనం ని కూడా అదే స్థాయిలో ఆధునీకరించి పేద విద్యార్థులకు, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల ఆర్థిక రాజకీయ అభ్యున్నతికి ఒక వేదికగా తీర్చిదిద్దాలని కోన రఘుపతిని కోరారు . ఈ కార్యక్రమంలో చుండూరు ఎం.పి.పి. జాలాది రూబేను ,ఇనగలూరి మాల్యాద్రి ,వడ్డి ముక్కల డేవిడ్ ,డాక్టర్ కాగిత వరప్రసాద రావు, దగ్గు మల్లి ధర్మారావు ,బిఎస్పీ నేత కాగిత కోటేశ్వరరావు, కాగిత సుందరదాసు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం:సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ,మార్చి3:సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు.శుక్రవారం గాంధీ నగర్ ఐఎంఏ హాల్ లో జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో డైరి అవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశోధనాత్మకమైన జర్నలిజం అవనరమని అభిప్రాయపడ్డారు.జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.జర్నలిస్టుల అవసరమైన సహాయం చేసేందుకు ఇళ్ళ స్థలాలు రాని వారు ఒక మోమొరడం సమర్పిస్తే ఇళ్ళ స్థలాలు ఇప్పించేందుకు సిద్దమని అన్నారు.కోవిడ్ బారిన పడి మృతి చెందిన విలేకరుల కుటంబాలను ఆదుకునేందుకు జర్నలిస్ట్ మిత్రుల ప్రయత్నం అభినంధనీయమని అన్నారు.ఆనంతరం విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును కాంక్షించే జర్నలిస్టులు కరోనా భారిన పడి మృతి చెందడం విచారకరమని అని అన్నారు.జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చిన ఆదుకునేందుకు విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సిద్దంగా ఉందన్నారు.క్రిష్ణ జిల్లా హెూల్ సేల్ డ్రగ్ ట్రేడ్ ఆసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొండపల్లి బుజ్జి మాట్లాడుతూ జర్నలిస్ట్ కుటుంబాలకు జర్నలిస్టులకు మందులు అందించేందుకు సిద్దమని అన్నారు.19డివిజన్ కార్పోరేటర్ రహానా నాహీద్ జర్నలిస్ట్ మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆనంతరం జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎ.వి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు వచ్చిన సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు,నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మికి కొనకళ్ళ విద్యధరరావుకు,కొండపల్లి బుజ్జికి,రహానా నాహిద్ కు సహాయ సహాయ సహకారన్ని అందించిన చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యలకు,న్యూటివి సిఇఓ లక్ష్మణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దిశ డైరిని ఆవిష్కరించడం విశేషం దిశ డైరిని వార్త ప్రభ ఎడిటర్ శ్రీరామ్ యాదవ్,కొనకళ్ళ విద్యధర రావు ,కొండపల్లి బుజ్జి ఆవిష్కరించారు.ఆనంతరం కోవిడ్ తో మృతి చెందిన కుటుంబాలకు ఎమ్మెల్యే మల్లాది,మేయర్ భాగ్యలక్ష్మీ చేతుల మీదగా అర్ధిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి,ఉపాధ్యక్షులు,టి.వి.ప్రసాద్,ముకుందా గుర్నాథ్,సభ్యులు సునీల్ ,జోజి,సురేష్,వి న్యూస్ హరి తదితరులు పాల్గొన్నారు.


### అమరావతి మహిళా రైతుల పోరాటం స్ఫూర్తిదాయకం



ఒంగోలు : ఎండనక వాననక, రాత్రనకా పగలనకా శ్రమిస్తూ, అమరావతి మహిళా రైతుల పోరాటం సూర్తిదాయకమని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుని స్వాగతిస్తున్నామని,హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా రీజియన్ ఛైర్మన్ షేక్. ఖలీఫాతుల్లాబాషా అన్నారు.ఒంగోలులో జరిగిన ఓ కార్యక్రమంలో, పాల్గొనేందుకు వచ్చిన ఆయన హైకోర్టు తీర్పుపై మాట్లాడుతూ, అమరావతి రైతులకు ఇంత కాలానికి న్యాయం జరిగిందని, హర్షం వ్యక్తం చేశారు.ఏపీలోని మూడు రాజధానులు, సీఆర్డీఏ రద్దులపై హైకోర్టు సంచలన తీర్పు, సీఎం జగన్‌కు ఊహించని షాక్ అని, అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలని, ఉన్నది ఉన్నట్లుగా అభివృద్ధి చేయాలని కీలక ఆదేశాలు జారీ చేసిందన్నారు. సీఆర్డీఏ చట్టం ప్రకారమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలని, 6 నెలల్లో ఒప్పంద ప్రకారమే అభివృద్ధి చేయాలని పేర్కొందన్నారు.3నెలల్లో రైతులకు అభివృద్ధి చేసినప్లాట్లు అప్పగించాలని, రైతులకు అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వాలని తెలి పిందని, అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు కోర్టుకు నివేదిక ఇవ్వాలని, రాజధాని అవసరాలకు తప్ప, వేరేవాటికి భూములు ఇవ్వొద్దని ఆదేశా లు జారీ చేసిందన్నారు. పిటిషన్ల ఖర్చుకోసం రూ.50 వేలు ఇవ్వాలని, కొంతమంది న్యాయమూర్తులు,ఈ కేసులు విచారించొద్దన్న పిటిషన్‌ను ఏపీహైకోర్టు కొట్టివేసి, రాజధానిపై నిరయాలు, చట్టాలుచేసే అధికారం, అసెంబ్లీకిలేదని తేల్చిచెప్పిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించి, హైకోర్టు తీర్పును శిరసావహించాల్సిన బాధ్యత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఉందని, ఎటువంటి నిరయం తీసుకుంటారో, ముఖ్యమంత్రి జగన్ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.

### జాతీయ చేనేతఐక్యవేదిక రాష్ట్ర కార్యనిర్వహణ కో-కన్వీనర్‌గా బండ్ల బాబు

**చేనేత సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తానన్న బండ్ల వెంకటేశ్వరరావు(బండ్ల బాబు)**



చీరాల : పార్టీలకతీతంగా, నిస్పక్షపాతంగా, చేనేత సమస్యలపై పోరాడతానని, నమ్మకంగా పదవి ఇచ్చిన, వారినమ్మకాన్ని వమ్ము చేయకుండా , పదవి ఇచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, బండ్ల బాబు స్పష్టం చేశారు.నిష్పక్షపాతంగా పార్టీలకు అతీతంగా చేనేత సమస్యలపై పోరాడ తానని వారికి అండగానిలుస్తానని,బండ్ల వెంకటేశ్వరరావు(బండ్ల బాబు) స్పష్టం చేశారు.ప్రకాశంజిల్లా చీరాల నియోజవర్గం వేటపాలెం మండ లం రామన్నపేట గ్రామనివాసి, బండ్ల.వెంకటేశ్వరరావు (బాబు)ని, జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్రకార్యనిర్వహణ కో-కన్వీనర్‌గా నియమిస్తూ, జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ "నీలూరి రుషింగప్ప" చేనేత ఇక్య వేదిక జాతీయ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున ఆదేశాల మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్రములోని చేనేత వర్గాల సమస్యల పై స్పందించి చేనే త కార్మికులకు ప్రభుత్వపథకాలు అందే విధంగా పోరాటము చేయాలని, వాటి నివేదికలు రాష్ట్ర మరియు కేంద్ర శాఖలకు పంపాలని, అలాగే రాష్ట్ర కమిటీ సూచన మేరకు నడుచుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు.ఆంధ్రప్రదేశ్లోని 13 జిల్లాలలో చేనేతపరిశ్రమ మీద ఆధారపడి జీవిస్తున్న కార్మికులకుఅండగా ఉండి, పరిశ్రమ అభివృద్ధి కోసం శ్రమిస్తూ, ఏపీలోని చేనేతపరిశ్రమలో,పుట్టి పెరిగి చేనేత అభివృద్ధి కోసం, అహర్నిశలు సేవచేసిన ప్రగడకోటయ్య పేరు బాపట్ల జిల్లాకు నామకరణం చేయాలని కోరుతూ,సేవా దృక్పథం తోటి అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానని తెలియజేస్తూ, సేవ చేసుకునే అవకాశం ఇచ్చిన, జాతీయ చేనేత ఐక్య వేదిక కమిటీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, బండ్ల బాబు అన్నారు.ఆయా రంగాల ప్రముఖులు ఈ సందరరేగా బండ్ల బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ అభ్యర్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ



వినుకొండ(ప్రజాపాలన ప్రతినిధి): స్థానిక 19 వ వార్డులో గుంటూరు వారి జన శిక్షణ సంస్థాన్ వారి ఆధ్వర్యంలో మూడు నెలల వ్యవధి కోర్సులో శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ అభ్యర్థులకు గురువారం సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 19 వ వార్డు కౌన్సిలర్ యమ్.ఎస్ కే .బాష హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన శిక్షణ సంస్థాన్ వారు ఇటువంటి బ్యూటీషియన్ శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ శివ పార్వతి ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ డి. కోటేశ్వరరావు , స్థానిక మహిళలు హాజరయ్యారు.

## సొంతింటి కల కు బ్యాంకు రుణాలు ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు మార్చ్03( ప్రజా పలన ప్రతినిధి) :రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల మంది ఇళ్లులేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు జగనన్న కాలనీలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో పొన్నూరు పట్టణం మునిసిపల్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే కిలారి పొన్నూరు పట్టణం లోని జగనన్న కాలనీ లబ్ధిదారులకు 13 లక్షల రూపాయలను లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందించారు. అనంతరం వారికి జగనన్న కాలనీ లబ్ధిదారులకు బ్యాంకు రుణ పత్రాలను అందించారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ డాక్టర్.ఎన్. రాధా డి ఈ ఆకుల శ్రీనివాసరావు, హౌసింగ్ డిఈ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెదకాకాని గ్రామం లోని శ్రీ పెరంటలమ్మ తల్లి నూతన పాలకవర్గ ఎన్నిక




పొన్నూరు మార్చ్03( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని గ్రామంలోని శ్రీ పేరంటాలమ్మ దేవస్థానంనకు నూతన పాలక మండలి ఎన్నిక జరిగింది. అందులో భాగంగా నూతన పాలక మండలి సభ్యులు పొన్నూరు శాసనసభ్యులు కిలారి రోశయ్యను గురువారం మర్యాదా పూర్వకంగా కలిశారు. దేవస్థానం అభివృద్ధికి పాలకమండలి కృషిచేయాలని కిలారి రోశయ్య సూచించారు. దేవస్థాన సభ్యులను దృశ్యాలు వాలతో సన్మానించి అభినందించారు.

## శంభు దేవర మఠం లోఅన్నసంతర్పణ



పొన్నూరు మార్చ్03( ప్రజా పాలన ప్రతినిధి) : మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని చేబ్రోలు గ్రామం లోని శ్రీ శంభు దేవర మఠంలో గుమ్మడి సిద్ధ శివలింగ ప్రసాద్ శంభు దేవర స్వామి ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం జరిపించారు. వేలాది మంది భక్తులు ఈ అన్నసంతర్పణ లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నసంతర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు పరిసర గ్రామ భక్త జనం పాల్గొన్నారు.

### సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు




పొన్నూరు మార్చ్03 ప్రజా పాలన ప్రతినిధి :మహాశివరాత్రి సందర్భంగా స్థానిక పట్టణంలోని శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్రములోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దేవస్థాన పూజారులు గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాల పునర్విభజన అశాస్త్రీయం - విభజనపై పునరాలోచన చేయండి



ఒంగోలు : జిల్లాల పునర్విభజన ప్రక్రియ అశాస్త్రీయంగా ఉందని, ప్రభుత్వ ప్రతిపాదనలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, జిల్లా అవసరాలు, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రజల సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకొని, నూతనజిల్లాల ఏర్పాటు ఆవశ్యకతనుగుర్తించాలని, ప్రకాశం జిల్లా తెలుగుదేశంపార్టీ శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, మాజీ ఎమ్మెల్యే ముత్తు ముల అశోక్ రెడ్డి లు, ప్రభుత్వ ప్రణాళికశాఖ కార్యదర్శి విజయ్‌కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ప్రకాశం జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలమేరకు రూపొందించిన వినతిపత్రాన్ని, గుంటూరులోని ప్రణాళిక శాఖ కార్యాలయంలో, ప్రభుత్వ ప్రణాళికశాఖ కార్యదర్శి విజయ్‌కుమార్ కు గురువారం వారు అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, ప్రకాశం జిల్లాను పునర్విభజనలో అశాస్త్రీయంగా చేపట్టారని వివరించారు. పునర్విభజన ప్రతిపాదనలు అమల్లోకి వస్తే., జిల్లా మూడు ముక్కలు అవుతుందన్నారు. దశాబ్దాల ప్రకాశంజిల్లా ప్రజల కల నెరవేరదన్నారు. దీనికితోడు పరిపాలనా సౌలభ్యం కోసం,ఏర్పాటుచేసిన జిల్లాల విభజనతో, ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు పరిపాలనాసౌలభ్యం కోసం, ఏర్పాటుచేసిన విభజన ప్రక్రియ,జిల్లా ప్రజలకు శాపంగా మారకూడదన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా, ఏర్పడిన ప్రకాశం జిల్లా ఆశయానికి, తూట్లు పొడిచినట్లు అవుతుందన్నారు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో,అనేక మంది మేధావులు 1970 ఫిబ్రవరి 2న, ఒంగోలు కేంద్రంగా ప్రకాశంజిల్లా ఏర్పాటుకు పూనుకున్నారని,గుర్తు చేశారు. గుంటూరు ,నెల్లూరు,కర్నూలు జిల్లాల్లో, అత్యంత వెనుకబడినప్రాంతాలను కలిపి, నాటి పెద్దలు ప్రకాశంజిల్లాకు రూపకల్పన చేశారన్నారు. 1972లో మాజీముఖ్యమంత్రి ప్రకాశం పంతులు పేరుతో, ఒంగోలు కేంద్రంగా ప్రకాశంజిల్లాగా, నామకరణం చేశారన్నారు. ఒక లక్ష్యంతో ఏర్పడిన జిల్లా ఆశించిన అభివృద్ధి ఇప్పటికి జరగలేదన్నారు. వైసీపీప్రభుత్వం పునర్విభజన పేరుతో ప్రకాశంజిల్లాను మూడుముక్కలు చేయడం అత్యంత అశాస్త్రీయం,బాధాకరం అన్నారు. ప్రభుత్వం తీసుకున్ననిరయంతో, ఏ ఒక్క ప్రాంతానికీ ఈ పునర్విభ జన ద్వారా, న్యాయం జరిగే అవకాశం లేదని ఘంటాపథంగా పేర్కొన్నారు. అశాస్త్రీయంగా చేపట్టిన విభజనతో, అనేక ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని వారు వివరించారు. రాష్ట్రంలో 24మండలా లతో, అతిపెద్ద రెవెన్యూడివిజన్‌గా ఉన్న కందు కూరును, పూర్తిగా రద్దు చేయడం సరికాదని, ఆ డివిజన్‌ను కొనసాగించాలన్నారు. జిల్లాల విభజనపేరుతో అశాస్త్రీయంగా, హడావుడిగా రాజకీయ ప్రయోజనాల కోసం , జిల్లాల ఏర్పాటు చేయడం వల్ల ఆ లక్ష్యం నెరవేరదన్నారు. ప్రభుత్వం విధానపరమైన ఆలో చనలను ఆచరణలో పెట్టాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలకు పరిపాలనావికేంద్రీకరణ జరగాలం టే, రెవెన్యూడివిజన్ల సంఖ్యను పెంచాలన్నారు. ప్రకాశంజిల్లాలో ప్రస్తుతం ఉన్న 3 రెవెన్యూ డివిజన్ల (ఒంగోలు, మార్కాపురం, కందుకూరు)లను వికేంద్రీకరణచేసి, 6 రెవిన్యూ డివిజన్లుగా విభజించాలన్నారు. జిల్లా విభజన తప్పనిప రిస్థితి అయితే, ఒంగోలుకేంద్రంగా ప్రకాశంజిల్లాను, మార్కాపురం కేంద్రంగా మరో కొత్తజిల్లాను, ఏర్పాటు చేయాలనికోరారు .ఒంగోలు కేంద్రం గా ప్రకాశం జిల్లాను, చీరాల, పర్చూరు, అద్దంకి, సంతనూతలపాడు, ఒంగోలు, కొండపి, కందుకూరు నియోజకవర్గాలతో ఏర్పాటు చేయాలన్నారు. మార్కాపురం కేంద్రంగా పశ్చిమప్రాంత నియోజకవర్గాల్కెన మార్కాపురం, దర్శి, కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాలతో, మరో కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని వివరించారు. దీని ద్వారా అత్యంత వెనుకబడిన పశ్చిమ ప్రాంతానికి సమగ్రమైన అభివృద్ధి ప్రణాళికతో, రూపురేఖలను మార్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలసౌలభ్యం కోసం ప్రభుత్వం మరోసారిఆలోచించి నిరయం తీసుకుంటే, ప్రకాశం జిల్లా లోని అన్నిప్రాంతాల అభివృద్ధికి, మార్గంఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పునర్విభజననేపథ్యంలో జిల్లాను మూడుముక్కలు చేయడం వల్ల, జిల్లాప్రజానీకంనుంచి పెద్దఎత్తున అనేకరోజులుగా నిరసనలు వ్యక్తమవుతున్నాయని,తాత్కాలిక రాజకీయప్రయోజనాల కోసం కాకుండా, దీర్ఘకాలిక ప్రజా ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకుని జిల్లాల, రెవెన్యూడివిజన్లను ఏర్పాటుచేయాలని కోరారు. జిల్లాల విభజనపై పునరాలోచించి నూతనప్రతిపాదనల కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు,మాజీప్రజాప్రతినిధులు, మేధావులు,ప్రజాసంఘాలు, అభివృద్ధిలోభాగస్వాములు అయిన ప్రతిఒక్కరి అభిప్రాయాలు తీసుకుని ప్రక్రియను చేపట్టాలన్నారు. ప్రకాశంజిల్లా ప్రజల పక్షాన, తెలుగుదేశం పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని కోరారు. కృతజ్ఞతలు : ఎమ్మెల్యే ఏలూరిని కలిసిన అమరావతి మహిళా రైతులు... కోర్టు తీర్పు పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పాదయాత్రలో ఎమ్మెల్యే ఏలూరి చేసిన కృషిని వారు గుర్తు చేసుకున్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ఓలేటి నాగేశ్వరరావు పై దాడిని ఖండించిన జర్నలిస్టులు, అఖిలపక్ష నేతలు



కావలి మార్చి 3 ప్రజాపాలన ప్రతినిధి :సీనియర్ పాత్రికేయులు ఓలేటి నాగేశ్వరరావు పై బుధవారం ఆయన విధి నిర్వహణలో వార్తా కార్యాలయంలో ఉండగా చేవూరు చిన్న మరొక ఇద్దరు రాత్రి దాడి చేసిన తీరును కావలి అఖిలపక్ష నేతలు తీవ్రంగా ఖండించారు. అనంతరం జర్నలిస్టులు ,ఆర్యవైశ్యులు కలసి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో గురువారం పట్టణంలో సంపూర్ణ బంద్ కు పిలుపు ఇచ్చి పాటించారు. అనంతరం ఓలేటి నాగేశ్వరరావు పై దాడిని ఖండిస్తూ జర్నలిస్టుల ఆద్వర్యంలో అఖిలపక్ష నేతలు ,ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్ వద్ద నుంచి ఆర్డీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీవో కు వినతపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు తెలుగుదేశం నుంచి మాలేపాటి సుబ్బానాయుడు ,గ్రంధి యానాదిశెట్టి,జ్యోతి బాబురావు కాంగ్రెస్ పార్టీ నుంచి చింతాల వెంకట్రావు బిజెపి నుంచి కందుకూరు వెంకట సత్యనారాయణ, బ్రహ్మానందం, జనసేన నుంచి సిద్దు, వెంకట సుబ్బయ్య ,రుషి కేష్ , సాయి సిపిఐ నుంచి దామా అంకయ్య ,డేగా సత్యం ,సిపిఎం నుంచి పెంచలయ్య ,న్యూడెమోక్రసీ నుంచి కరవది బాస్కర్ మాట్లాడుతూ వార్తా కార్యాలయంకు వెళ్లి మరి జర్నలిస్ట్ నాగేశ్వరరావు పై దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. అలానే దాడి చేసిన వ్యక్తే అట్రాసిటీ కేసు పెడితే పోలీసులు ఆ కేసును రిజిస్టర్ చేయటాన్ని తప్పుపట్టారు. ఇప్పటికైనా దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అలానే ప్రజల పక్షాన నిలబడి వారి గొంతుకను వినిపిస్తున్న జర్నలిస్ట్ క్లబ్ సభ్యుల పై దాడిని ప్రోత్సహిస్తున్న అధికార పార్టీ నేతల పై నిప్పులు చెరిగారు. జర్నలిస్టుల మధ్య చిచ్చు పెట్టి రెండు వర్గాలుగా విభజించిన ఘనత ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డికే దక్కిందన్నారు. అనధికారికంగా అన్నా క్యాంటిన్ లో ప్రెస్ క్లబ్ ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. గతంలో కూడా అధికార పార్టీకి వ్యతిరేకంగా వార్తాలు వ్రాసిన వారిపై దాడులు చేసారని ఇప్పుడు కూడా ఇదే పునరావృతం కావటం సిగ్గు చేటు అన్నారు. ఇలాంటి దాడులు భవిష్యత్తు లో జరిగితే రాష్ట్ర వ్యాప్తా ఉద్యమం తపదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్ ,రాజ్ కుమార్ చౌదరి,ఏగూరి చంద్రశేఖర్,దావులూరి దేవకుమార్ ,ఆర్యవైశ్యులు కనమర్లపూడి నారాయణ, అమరా వేదగిరి ,బొగ్గవరపు సత్య ,నల్లూరు రోసయ్య మోడరన్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రిక్షా తొక్కుతూ నిరసన తెలిపిన కొత్తపల్లి, పొత్తూరి



నరసాపురం, మార్చి 3 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంలో జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా గురువారం 31 వ రోజు పట్టణానికి చెందిన రిక్షా పుల్లర్స్ మరియు టాటా ఏసీ ఓనర్స్ కమ్ డ్రైవర్స్ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. అనంతరం దీక్ష విరమణ తరువాత రిక్షా పుల్లర్స్ తమ రిక్షాలతో నిరసన ర్యాలీ చేపట్టగా ఈ ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు రిక్షా తొక్కుతూ జిల్లా కేంద్రంపై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అఖిలపక్ష జేఏసీ నేతలు నెక్కంటి సుబ్బారావు, కోటిపల్లి సురేష్, ఆరేటి మృత్యుంజయరావు, దొండపాటి స్వాములు, రాయుడు శ్రీరాములు, వనమాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎఫ్ ఎగవేత సంస్థలపై కొరడా ఝుళిపింపు

విజయవాడ: కార్మికులు ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం పడాల్సిన కొన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఉద్దేశపూర్వకంగా కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్నాయి. ప్రతి నెల జీతం లో కార్మికుల నుంచి పిఎఫ్ షేర్ కట్ చేస్తూనే... ఆ సొమ్మును వెంటనే పిఎఫ్ కార్యాలయానికి జమ చేయకుండా ఆ సొమ్మును తాత్కాలికంగా తమ తమ స్వప్రయోజనాలకు వాడుకుంటున్నారు. అలాగే తమ ధనాన్ని కూడా చెల్లించడం లేదు దీనివల్ల కార్మికులు ఎంతగానో నష్టపోతున్నారు. ఈ నేపథ్యం లో గుంటూరు పిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం కమిషనర్ అలాంటి సంస్థలపై కొరడా ఝులిపించడం ప్రారంభించారు. ఈ క్రమంలో విజయవాడ కేంద్రంగా పనిచేస్తున్న ఏపీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ సొసైటీ గడచిన రెండేళ్లుగా తన వద్ద పనిచేస్తున్న 90 వేల మంది ఉద్యోగ కార్మికుల నుంచి వసూలు చేస్తున్న వారి షేరు ధనం.... అలాగే తమ వాటా.... రెండింటినీ జమ చేయకుండా కాలం వెళ్లదీస్తున్నారు. ఈ నేపథ్యంలో కమిషనర్ శ్రీ రాజేశ్వర రాజేష్ ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తూ నోటీసులపై నోటీసులు జారీ చేసి రావాల్సిన నయాపైసా తో సహా మదింపు చేశారు... ఇక గత్యంతరం లేని స్థితిలో లో ఆ యాజమాన్యం అసలు బకాయి... అపరాధ రుసుము కలిపి మొత్తం ఐదు కోట్ల 7 లక్షల రూపాయలు చెల్లించింది. దీంతో కార్మికులంతా కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యాజమాన్యాలు క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తూ కార్మికుల సంక్షేమానికి పాటుపడాలన్నారు.


## నాయి బ్రాహ్మణులకు సినీ నటుడు మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలి



### జాతీయ బీసీ సంక్షేమ సంఘ నాయకుల డిమాండ్

చిలకలూరిపేట: (ప్రజా పాలన)ప్రముఖ సినిమా హీరో మంచు మోహన్ బాబు నాయి బ్రాహ్మణులకు క్షమాపణలు చెప్పాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని పొట్టిశ్రీరాములు కాంప్లెక్స్ లో గల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యాలయం లో వారు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నాగ శ్రీను అనే అతను నాయి బ్రాహ్మణ కులానికి చెందిన వ్యక్తి మోహన్ బాబు ఇంట్లో ఎయిర్ స్టైలిష్ గా పని చేస్తారని, అటువంటి వ్యక్తిని కులం పేరుతో దూషించటమే కాకుండా వారి ఇంట్లో పని చేస్తున్న పలువురు వ్యక్తులను పిలిపించి మోకాళ్ళ మీద కూర్చోబెట్టి చాలా అవమానకరమైన వ్యాఖ్యలు చేయడమే కాకుండా వారి ఇష్టానుసారంగా ప్రవర్తించారని నాయకులు మండిపడ్డారు. ఈ విషయమంతా వారి తనయుడు మంచు విష్ణు చూస్తూ ఉండగా జరుగుతున్నా చూసి నవ్వుకొని ఆనంద పడ్డారు కానీ వారి తండ్రి మోహన్ బాబును నివారించే ప్రయత్నం చేయలేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టుమని పది సినిమాలు తీయడం చేతకాదు.. సినిమాలు ఫ్లాపులు అవుతాయని అటువంటి వ్యక్తులు కూడా మా జాతి గురించి మాట్లాడడం చాలా దారుణం అని ఎద్దేవా చేశారు. నాగ శ్రీను అనే వ్యక్తి మీడియా ముందు ఈ విషయాలన్నీ వెల్లడించడంతో వారు అతనిపైన దొంగతనం చేశారని కేసు పెట్టారూ. నిజంగా అటువంటి తప్పు ఏదైనా చేసి ఉంటే వారి ఇంటి పరిసర ప్రాంతాల్లో కానీ, వారి ఇంట్లో ఉన్నటువంటి సీసీ ఫుటేజీ ఆధారంగా చేసుకొని పోలీసులు కేసులు నమోదు చేయాలన్నారు. నాయి బ్రాహ్మణులు కనుక లేకపోతే ఏ శుభకార్యం జరగడం లేదని అటువంటి వ్యక్తుల కులం గురించి మాట్లాడడం ఏమిటని పలువురు ప్రశ్నించారు. ఈ విషయంపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య స్పందించారని, వారి బాటలోనే మరికొంతమంది నాయకులు ముక్తకంఠంతో ఖండించారని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ ముస్లిం మైనార్టీ ఐక్యవేదిక నాయకులు మాదాసు పృధ్వీ సాయి, కొండ్రముట్ల నాగేశ్వరరావు,పఠాన్ మహమ్మద్ ఖాన్, తుర్లపాటి నాగేష్, మగులూరి వెంకటేశ్వర్లు, పిల్లుట్ల హనుమాన్, అట్లూరి శ్రీనివాసరావు,కావూరు రామకృష్ణ, ఆవుల శ్రీనివాసరావు, శివాజీ, రాజపూడి వెంకట్,మురుగుల గోపి, సన్నాయిల శ్రీకాంత్, చేబ్రోలు వెంకటేష్, మాదాసు తేజ, ఉదయగిరి భాస్కర్ శివ తో పాటు పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## చందన నాగేశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలసిన సాటిలైట్ సిటీ వైస్సార్సీపీ నాయకులు: గ్రామాల్లో త్వరలో కో ఆర్డినేటర్



రాజమండ్రి రూరల్: ప్రజా పాలన ప్రతినిధి:రాజమండ్రి రూరల్ నియోజకవర్గం రూరల్ మండలం సాటిలైట్ సిటీ గ్రామముకు చెందిన యువత వైస్సార్సీపీ రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. రాజమండ్రి రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ని శాటిలైట్ సిటీ యువత మర్యాద పూర్వకంగా కలిసి, సాటిలైట్ సిటీ లో స్థానికంగా నెలకొన్న సమస్యలను చందన నాగేశ్వర్ కి వివరించారు, చందన నాగేశ్వర్ స్పందిస్తూ శాటిలైట్ సిటీ లో నెలకొన్న సమస్యలను త్వరలోనే పర్యటన చేసి సమస్యలు పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను యువత ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలియజేసి, ప్రజా సేవలో యువత మమేకం అవ్వాల్సిన అవసరము ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాటిలైట్ సిటీ యువత గొర్రెల రమణ, గౌతమ్, శ్రీనులక్ష్మణ్,మయీాదిన్,కె పైడిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో రికార్డులను పక్కాగా ఉంచుకోవాలి

### బాపట్ల ఉర్దూ రేంజ్ డీఐ నజ్మ ఖాతున్



చందోలు (పిట్టలవానిపాలెం – ప్రజాపాలన) : పాఠశాలలో రికార్డులను పక్కాగా ఉంచుకోవాలని బాపట్ల ఉర్దూ రేంజ్ డీఐ నజ్మ ఖాతున్ సూచించారు. పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలు పంచాయతీ శివారు నదిముల్లా పాలెం మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో గురువారం బాపట్ల ఉర్దూ రేంజ్ డీఐ నజ్మ ఖాతున్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉర్దూ భాషాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రహమతుల్లా, ఖాసీం ఉన్నారు.

## సాయి తెరిస్సా ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం,కోడిగుడ్లు పంపిణీ

పాలకొల్లు: ప్రజా పాలన ప్రతినిధి:సాయి తెరిస్సా ట్రస్ట్ వ్యవస్థాపకులు జల్లి ఏసు ఆధ్వర్యంలో,ప్రతీ నెలలో మూడవ తారీఖున వందమంది మహిళలకు బియ్యం, గుడ్లు పంపిణీ చేస్తూ, పలు సహాయక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈసందర్భంగా జల్లి ఏసు ఉపకారానికి ప్రత్యుపకారము చేయగలిగిన వారికీ మనము ఉపకారము చేయుటకంటే ఎలాంటి ప్రత్యుపకారము చేయలేని వారికి చేయుటయే దైవసేవ అని పేర్కొన్నారు. ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ ట్రస్ట్ ని ముందుకు తీసుకువెళ్లి అనేకమందికి సహాయ సహకారాలు నిర్వహిస్తామని అన్నారు.

## మేకపాటి గౌతమ్‌రెడ్డి మహోన్నత వ్యక్తి : కాటంరెడ్డి

కావలి మార్చి 3ప్రజాపాలన ప్రతినిధి :స్వర్గీయ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని అణువణువునా నింపుకొన్న మహోన్నతమైన వ్యక్తి అని మనస్సున్న మహారాజు అని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే గొప్ప మనస్సున్న వ్యక్తి అని గురువారం ఆయన కార్యక్రమానికి హాజరై కావలి మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి మనస్సును నొప్పించకుండా తనవంతు సహాయ సహకారాలు అందించే వ్యక్తి ఐటి పరిశ్రమల శాఖ మంత్రి గౌతమ్‌రెడ్డిఅని తన వంతు సహాయ సహకారాలు అందించే ప్రియమైన వ్యక్తి ఆకస్మిక మరణం వలన పార్టీకి తనకు తీరనిలోటు అని వారి పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడిని ప్రార్ధిస్తూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన తండ్రిఅయిన మేకపాటి రాజమోహన్‌రెడ్డిని కలిసి ఆయనకు వారి కుటుంబ సభ్యులు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట గోసల గోపాల్‌రెడ్డి, అనంతరాజు, కృష్ణంరాజు, శేకర్‌రెడ్డి, వెంగళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోటి రూపాయలతో దేవరంపాడు ఆలయ అభివృద్ధి

సత్తెనపల్లి:ప్రజాపాలన: రాజుపాలెం మండలంలోని దేవరంపాడు గ్రామంలో స్వయంభువుగా వెలసిన నేతి వెంకన్న స్వామి ఆలయ తిరునాళ్ళ వేడుకలు ఒక గ్రామానికి మాత్రమే సంబంధించినవి కావని నియోజకవర్గానికె తలమానికంగా రూ.కోటి తో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని శాసనసభ్యులు లిఅంబటి రాంబాబులి పేర్కొన్నారు. ఆలయ వేడుకలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు ఈ నెల 5 న వస్తున్న దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు పర్యటనను సమిష్టిగా విజయవంతం చేసేందుకు నాయకులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పర్యవరణ నిర్వహణ కార్పొరేషన్ చైర్మన్ చంద్రశేఖర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధిని మనమందరం ప్రత్యక్షంగా పరిశీలించి ప్రచారం చేస్తే భవిష్యత్తులో భక్తుల సంఖ్య పెరిగి ఆలయం ఇంకా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆకాంక్షించారు. రూ 25 లక్షల రూపాయలతో స్నాన ఘాట్ లు, కల్వర్టు నిర్మించామన్నారు. వీటితో పాటు ఘాట్రోడ్డు నిర్మాణం, రోడ్డు డివైడర్, విద్యుత్ ఇతర అభివృద్ధి పనులు పూర్తయ్యాయన్నారు. ప్రతి శనివారం 5 నుంచి 6 వేల మందికి అన్నదానం నిర్విఘ్నంగా జరుగుతుందన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి రూ. 50 లక్షల నిధులు సమకూరే అవకాశం ఉందన్నారు. మొత్తం మీద కోటి రూపాయలతో అభివృద్ధి పనులను పూర్తి చేసి పల్నాటి తిరుమల పేరును సార్థకంగా నిలపాలనేదే లక్ష్యమన్నారు. గత ఎన్నికల సమయంలో ఇక్కడ పూజలు నిర్వహించి నామినేషన్ వేసి విజయం సాధించామని.. ఈ సెంటిమెంట్ తో పాటు గత పాలకులు విస్మరించిన ఈ ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదేవిధంగా 5 వ తేదీ సాయంత్రమే సత్తెనపల్లి పట్టణంలో ఆర్యవైశ్యుల చిహ్నమైన గడియార స్తంభంను ప్రారంభించు కునేందుకు మీరు అందరూ సహకరించాలన్నారు. 8వ తేదీన రాష్ట్ర స్థాయిలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం భారీగా మహిళల సమీకరణ సమావేశం నిర్వహిస్తోందన్నారు నియోజకవర్గం నుంచి తరలి వెళ్ళేందుకు నేతలు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పర్యావరణ నిర్వహణ కార్పొరేషన్ చైర్మన్ లిగుబ్బా చంద్రశేఖర్‌లి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పాదయాత్రగా ఇంటింటికి తిరుగుతూ ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీ మేరకు గడియార స్తంభాన్ని సత్తెనపల్లి చిహ్నంగా నిర్మించడం పట్ల అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. దేవరంపాడు ఆలయాన్ని అభివృద్ధి చేయటంతో స్వామివారి ఆశీస్సులు అంబాటికి ఉంటాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చలంచర్ల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు , ఎంపీపీలు ఎలవర్తి పార్టీ జై బూన్ బి, తేలుకుట్ల రాజేశ్వరి, మెచారపు అనురాధ,ఎం పద్మ, జడ్పీటీసీలు సంకటి నాగేశ్వరమ్మ, సిరిగిరి చంద్రకళ , దొంతిరెడ్డి సునీత రెడ్డి, జూనెబోయిన హరీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కన్వీనర్లు నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, కన్వీనర్లు భవనం రాఘవ రెడ్డి,ఏపూరి శ్రీనివాసరావు, ఏంజెర్ లింగారెడ్డి, రైతు సలహా మండలి జిల్లా కమిటీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి , బాసు లింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు స్థానికులు ఉన్నారు.

## అంతా త్రివిక్రమ్ చేతిలోనే ఉంది అన్నాయ్!



త్రివిక్రమ్ – సునీల్ ఇద్దరూ కూడా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టక ముందు నుంచే మంచి ఫ్రెండ్స్. ఇద్దరూ కలిసే ఇండస్ట్రీకి వచ్చారు .. ఇద్దరూ కలిసే అవకాశాల కోసం ప్రయత్నించారు. ఇద్దరూ ఒకే రూమ్ లో ఉంటూ సినిమా కష్టాలను అనుభవించారు. ఆ తరువాత రచయితగా త్రివిక్రమ్ .. కమెడియన్ గా సునీల్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. సునీల్ కోసం త్రివిక్రమ్ విభిన్నమైన .. విలక్షణమైన పాత్రలను క్రియేట్ చేశాడు. ఆ పాత్రలన్నీ కూడా సునీల్ ను నెక్స్ట్ లెవెల్ కి తీసుకుని వెళ్లాయి. ఇప్పటికీ ప్రేక్షకులు ఆ సన్నివేశాలను తలచుకుని నవ్వుకుంటూనే ఉంటారు. 'నువ్వు నాకు నచ్చావ్' .. 'నువ్వే నువ్వే' .. 'మల్లీశ్వరి' .. 'అతడు' .. 'మన్మథుడు' వంటి సినిమాలు ఆ జాబితాలో మనకి కనిపిస్తాయి. అలా రచయితగాను .. దర్శకుడిగాను ఎప్పటికప్పుడు సునీల్ కోసం డిఫరెంట్ పాత్రలను సృష్టిస్తూ ముందుకువెళ్లాడు. తనని తాను నిరూపించుకుంటూ స్నేహితుడిని కూడా నిలబెట్టడమనేది త్రివిక్రమ్ విషయంలో స్పష్టంగా కనిపిస్తుంది. సునీల్ కి హీరో వేషాలు వెతుక్కుంటూ వచ్చేలా త్రివిక్రమ్ చేయగలిగారు. హీరో వేషాల వైపు వెళ్లిన సునీల్ అక్కడ కూడా కొంతకాలం పాటు తన జోరును చూపించాడు. కొన్ని హిట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా .. సునీల్ కి హీరోగా ఫ్లాపులు పడటం మొదలైంది. వాటి నుంచి బయటపడటానికి ఆయన ఎంతగా ప్రయత్నించినా కుదరలేదు. దాంతో ఆయన మళ్లీ కమెడియన్ తన ప్లేస్ ను వెతుక్కుంటూ వెనక్కి వచ్చేశాడు. అప్పుడు కూడా ఆయన కమెడియన్ గా తనకి మంచి బ్రేక్ ఇచ్చే పాత్రల కోసం త్రివిక్రమ్ ను ఆశ్రయించవలసి వచ్చింది. త్రివిక్రమ్ కూడా ఆయనకి 'అరవింద సమేత' .. 'అల వైకుంఠపురములో' అవకాశం ఇచ్చాడు. ఈ సినిమాల్లో సునీల్ నటించాడు అనడం కంటే కనిపించాడు అని చెప్పడమే కరెక్ట్. ఇక రీసెంట్ గా వచ్చిన 'భీమ్లా నాయక్'లోను సునీల్ కి త్రివిక్రమ్ ఒక రోల్ ఇచ్చాడు. అయితే సునీల్ చేసిన సీన్స్ ఎడిటింగ్ లో లేపేయడం వలన కేవలం ఒక్క పాటలో మాత్రమే కనిపించాడు. ఈ మూడు సినిమాలలో సునీల్ చేసిన పాత్రలు కమెడియన్ గా ఆయన కెరియర్ కి ఎంతమాత్రం హెల్ప్ కాలేకపోయాయి. పూర్వవైభవాన్ని అందుకోవాలని ఆరాటపడుతున్న సునీల్ కి నిరాశనే మిగిల్చాయి. ఇక త్రివిక్రమ్ తన తాజా చిత్రాన్ని మహేశ్ బాబుతో చేయడానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమాలోనైనా సునీల్ కోసం ఆయన ఒక డిఫరెంట్ రోల్ క్రియేట్ చేస్తాడేమో చూడాలి. లేదంటే ప్రస్తుతం సునీల్ వెళుతున్న మార్గంలో అలా కంటిన్యూ కావలసిందే.

## ఇంట్రెస్టింగ్ గా అనుపమ "బటర్‌ఫ్లై" టీజర్




బబ్లీ నటి అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్ లో బటర్‌ఫ్లైలో కనిపించనుంది. ఘంటా సతీష్ బాబు రచన మరియు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని జెన్ నెక్స్ట్ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. ఈరోజు ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. డైలాగ్ లేని టీజర్‌లో అనుపమ ఇద్దరు పిల్లలకు తల్లిగా కనిపించింది. ఒకరోజు, పిల్లలు తప్పిపోయారు మరియు ఆ తర్వాత, ఆమె వారి కోసం వెతకడం ప్రారంభించింది. తన పిల్లలను ఎవరు కిడ్నాప్ చేసారు, దాని వెనుక ఉన్న వ్యక్తిని అనుపమ ఎలా కనిపెట్టింది అనేది మనం మెయిన్ సినిమాలో చూడాల్సిన కథ. అర్విజ్ మరియు గిడియన్ కట్టా నేపథ్యం టీజర్ ను మరింత ఆసక్తికరంగా మార్చింది. థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతోందని టీజర్‌ను బట్టి తెలుస్తోంది. అనుపమకు ఛాలెంజింగ్ రోల్స్ లో ఇదొకటి అనేది టీజర్ చూసి చెప్పొచ్చు. నిహాల్ కొదటి కూడా సినిమాలో భాగమయ్యాడు. నటి భూమికా చావ్లా కీలక పాత్రలో కనిపించనుంది. బటర్‌ఫ్లై విడుదల తేదీని మేకర్స్ త్వరలో వెల్లడిస్తారు.

## శ్యామ్ సింగరాయ్ కోసం ఇద్దరు స్టార్ హీరోల పోటీ



నాని హీరోగా సాయి పల్లవి మరియు కృతి శెట్టి హీరోయిన్స్ గా నటించిన శ్యామ్ సింగరాయ్ సినిమా ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. నాని ద్విపాత్రాభినయం చేసిన ఈ సినిమాకు రాహుల్ సంకీర్త్యన్ దర్శకత్వం వహించిన విషయం తెల్సిందే. సినిమా కరోనా పరిస్థితుల నడుమ విడుదల అయ్యి కూడా మంచి వసూళ్లు దక్కించుకుంది. ఈ సినిమాను హిందీలో డబ్ చేసి భారీ ఎత్తున విడుదల చేయాలని భావించారు. కాని శ్యామ్ సింగరాయ్ సినిమాను డబ్బింగ్ చేసి విడుదల చేయడం కంటే రీమేక్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయంకు మేకర్స్ వచ్చారు. బాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు సైతం శ్యామ్ సింగ రాయ్ రీమేక్ రైట్స్ ను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించారు. ఎట్టకేలకు శ్యామ్ సింగ రాయ్ సినిమా హిందీ రీమేక్ కు సంబంధించిన చర్చలు తుది దశకు వచ్చాయి. బాలీవుడ్ దర్శకుడు ఈ సినిమా రీమేక్ ను చేయబోతున్నాడట. ఈ రీమేక్ కోసం బాలీవుడ్ కు చెందిన ఇద్దరు హీరోల పేర్లు పరిశీలిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. వారు ఇద్దరు కూడా ఈ రీమేక్ పై చాలా ఆసక్తిగా ఉన్నారట. కాని ఎవరి డేట్లు కుదురుతాయి అనేది తేల్చి ఆ తర్వాత ఒకరిని ప్రకటించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అజయ్ దేవగన్ మరియు షాహిద్ కపూర్ లు ఆ జాబితాలో ఉన్నారు. తెలుగు సినిమాలను రీమేక్ చేస్తే ఎలాంటి ఫలితాలు వస్తున్నాయో తెల్సిందే. అందుకే ఆ ఇద్దరు కూడా శ్యామ్ సింగ రాయ్ సినిమా కోసం పోటీ పడుతున్నారనే వార్తలు వస్తున్నాయి. నాని పాత్రను హిందీలో షాహిద్ కపూర్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. నాని నటించిన జెర్సీ సినిమా రీమేక్ కు మంచి రెస్పాన్స్ ఉంది. ఇంకా విడుదల కాకుండానే జెర్సీ సినిమా సూపర్ హిట్ అన్నట్లుగా హిందీ ఇండస్ట్రీ వర్గాల వారు చర్చించుకుంటున్నారు. ఈ సమయంలో శ్యామ్ సింగ రాయ్ పై ఆసక్తికర చర్చ జరుగుతోంది. శ్యామ్ సింగరాయ్ సినిమా పూర్వ జన్మల నేపథ్యంలో కథ సాగుతోంది. సినిమాలో నాని ద్విపాత్రాభినయం చేశాడు. శ్యామ్ సింగ రాయ్ ఒక రచయిత. ఆయన మళ్లీ ఈ కాలంలో జన్మించడం.. ఆయన రచనలు మళ్లీ వెలుగులోకి రావడం జరుగుతుంది. పూర్వ జన్మ గుర్తుకు వచ్చిన హీరో ఆ జన్మలో తన భార్య కోసం వెళ్లడం కూడా ఆసక్తికరంగా చూపించారు. దర్శకుడు ఒక విభిన్నమైన కాన్సెప్ట్ ను చాలా సహజంగా చూపించే ప్రయత్నం చేసి సఫలం అయ్యాడు. అందుకే ఈ సినిమా హిందీలో తప్పకుండా రీమేక్ అయ్యి మంచి విజయాన్ని అందుకునే అవకాశం ఉందంటున్నారు.

## పవన్ కళ్యాణ్ పై లీకులిస్తానని హరీష్ హామీ?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. త్రివిక్రమ్ – సాగర్ చంద్రతో కలిసి భీమ్లా నాయక్ తో బంపర్ హిట్ కొట్టాడు. తదుపరి త్రివిక్రమ్ – సుజీత్ కాంబినేషన్ తో మరో రీమేక్ కోసం సన్నాహకాల్లో ఉన్నాడు. అయితే అంతకుముందే స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ తో భవధీయుడు భగత్ సింగ్ అనే సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. చాలా రోజుల క్రితమే ఈ చిత్రాన్ని ప్రకటించారు. ఎట్టకేలకు ఈ సమ్మర్ లో సెట్స్ పైకి వెళుతోందని సమాచారం. ఈరోజు హరీష్ శంకర్ భీమ్లా నాయక్ సెట్స్ నుండి ఒక త్రోబ్యాక్ చిత్రాన్ని పంచుకున్నారు. దానికి "అబ్బాయిలు ఈ చిత్రాన్ని గుర్తుంచుకోండి. సమయం దొరికినప్పుడు ఈ ఉత్తేజకరమైన సంభాషణను పంచుకుంటాను" అని వ్యాఖ్యను జోడించారు. పవన్ కళ్యాణ్ అభిమానులకు హరీష్ శంకర్ హ్యాపీ న్యూస్ చెప్పినట్లుగా కనిపిస్తోంది. అది ఏమిటనేది ప్రస్తుతానికి సస్పెన్స్ గా ఉంచారు. సోషల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ ని హరీష్ శంకర్ ఎలా చూపిస్తాడో చూడాలి. పవన్ కోసం అతడు కాప్ స్టోరి రాసాడా? లేక ఇంకేదైనా సంథింగ్ రాసాడా? అన్నదానిపై రకరకాల ఊహాగానాలు సాగుతున్నాయి.

పాన్ ఇండియా ప్రయత్నమేనా?

ఇంతకుముందు కూడా హరీష్ శంకర్ తన ట్విటర్ ప్రొఫైల్ లో దీనికి సంబంధించిన కీలకమైన సమాచారాన్ని అందించారు. ప్రస్తుతం అన్ని పనులు జరుగుతున్నాయని దర్శకుడు హరీష్ ట్విట్టర్ లో స్పష్టం చేశారు. హరీష్ ట్విట్టర్ లో వాయిస్ నోట్ ను షేర్ చేశారు. హాయ్ గైస్.. భవదీయుడు భగత్ సింగ్ అప్ డేట్ ల కోసం చాలా మంది నన్ను అడుగుతున్నారు. సినిమాలో టైమింగ్ తో పాటు.. సినిమా టైమింగ్ కూడా అంతే ముఖ్యం అని నేను నమ్ముతున్నాను. అతి త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన అన్ని వివరాలను మీతో పంచుకుంటాను. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన అన్ని పనులు జరుగుతున్నాయి. మీ సహనం మద్దతు కి చాలా ధన్యవాదాలు అని అన్నారు. అంతకంతకు ఆలస్యమవుతుండడం వల్లనే హరీష్ పై అభిమానుల ఒత్తిడి పెరుగుతోంది. అందుకే ఇలా వివరణ ఇచ్చాడని భావించారు. అలాగే పవన్ కోసం హరీష్ కూడా పాన్ ఇండియా కంటెంట్ రెడీ చేస్తున్నాడన్న టాక్ వినిపిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

వీరమల్లు గెటప్ ఛేంజ్

పవన్ ప్రస్తుతం తన తదుపరి ప్రాజెక్ట్ హరి హర వీర మల్లుపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టారని తెలిసింది. ఇది చాలా కాలం నుండి చిత్రీకరణ దశలో ఉంది. కోవిడ్ వల్ల షెడ్యూల్స్ ఆలస్యమయ్యాయి. ఫిబ్రవరి చివరి వారం నుంచి ఈ ప్రాజెక్ట్ కోసం పవన్ తన డేట్స్ కేటాయించారు. ఈ షెడ్యూల్ లోనే హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ను సాంతం పూర్తి చేయాలని పవన్ భావిస్తున్నాడు. క్రిష్ ఈ చిత్రానికి దర్శకుడు కాగా.. ఈ చిత్రం పీరియాడిక్ యాక్షన్ డ్రామా. భారతదేశంలో ప్రవేశించిన బ్రిటీష్ వారి దోపిడీ నేపథ్యం.. కోహినూర్ వజ్రం.. నెమలి సింహాసనం దొంగతనం నేపథ్యంలో కొన్ని ఫిక్షనల్ ఎలిమెంట్స్ తో ఈ సినిమా కంటెంట్ ఉంటుందని ఇంతకుముందు టాక్ వినిపించింది. ఇది భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా కేటగిరీలో తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తోంది. పవన్ స్నేహితుడు ఏఎం రత్నం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## సూర్య "ఈటి" పై దర్శకుడి రిక్వెస్ట్ వైరల్..!




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య హీరోగా ప్రియాంకా మోహన్ హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ చిత్రం "ఈటి"(ఎవరికీ తలవంచడు). దర్శకుడు పాండిరాజ్ తెరకెక్కించిన ఈ సాలిడ్ యాక్షన్ మాస్ డ్రామా నుంచి నిన్ననే అన్ని భాషల ట్రైలర్స్ అయ్యి మంచి రెస్పాన్స్ ని అందుకున్నాయి. అయితే ఈ సినిమాకి సమందించి మేకర్స్ నిన్న ఒక ప్రెస్ మీట్ ని కూడా పెట్టారు ఇందులో సూర్య సహా దర్శకుడు పాండిరాజ్ తదితలు కూడా చాలా ఉత్సాహంగా పాల్గొని తమ సినిమాపై ఇంట్రెస్టింగ్ అంశాలు తెలిపారు. అయితే ఇందులో దర్శకుడు పాండిరాజ్ సూర్య అభిమానులకి మరియు సినిమా చూసే ఆడియెన్స్ కి ఒక రిక్వెస్ట్ వ్యక్తం చేశారు. ఈ సినిమా చూసిన తర్వాత ఆడియెన్స్ కానీ అభిమానులు గాని క్లైమాక్స్ కోసం మాత్రమే ఎవరికీ రివీల్ చెయ్యకండి అని చెప్పడం ఇపుడు అత్యంత ఆసక్తికరంగా మారింది. అంటే క్లైమాక్స్ లో ఎలాంటి ట్విస్ట్ ఉంటుందో అని ఇప్పుడు నుంచే మంచి ఎగ్జైట్మెంట్ రేగగా దర్శకుడి రిక్వెస్ట్ మాత్రం ఇప్పుడు మంచి వైరల్ గా మారింది.

## పెళ్లి పీటలెక్కబోతున్న తాప్సీ..

### డేట్ కూడా ఫిక్సైందట!?



కె.రాఘవేంద్ర రావు దర్శకత్వం వహించిన ఝుమ్మందినాదం చిత్రంతో సినీ కెరీర్ స్టార్ చేసిన అందాల భామ తాప్సీ.. ఫస్ట్ మూవీతోనే మంచి గుర్తింపు దక్కించుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. టాలీవుడ్లో స్టార్ హీరోయిన్గా కొన్నాళ్లు సత్తా చాటింది. అయితే ఇక్కడ అవకాశాలు తగ్గుతున్న సమయంలో బాలీవుడ్కి మఖాం మార్చేసిన తాప్సీ.. అక్కడ ప్రయోగాత్మకమైన చిత్రాలు చేసి బాగానే నిలదొక్కుకుంది. ప్రస్తుతం బాలీవుడ్లో బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ను టేకప్ చేస్తూ మస్తు బిజీగా గడుపుతున్న ఈ బ్యూటీ.. లాంగ్ గ్యాప్ తర్వాత తెలుగులో ఓ సినిమా చేసింది. అదే మిషన్ ఇంపాజిబుల్. స్వరూప్ ఆర్ఎస్జే దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మ్యాట్నీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై నిరంజన్ రెడ్డి అన్వేష్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 1న ఈ చిత్రం రిలీజ్ కానుందని మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. ఇదిలా ఉంటే.. తాప్సీ త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతోందట. బ్యాడ్మింటన్ ఆటగాడు మాథియాస్ బోతో తాప్సీ ఎప్పటినుంచో ప్రేమాయణం నడుపుతున్న సంగతి తెలిసిందే. సోదరి షగున్ పన్ను ద్వారా మాథియాస్ బో తాప్సీకి పరిచయమయ్యాడు. ఆ పరిచయం కాస్త ప్రేమకు దారితీసింది. వీరి ప్రేమను పెద్దలు కూడా ఆంగీకరించారు. అయితే వీలు చిక్కినప్పుడల్లా వెకేషన్లకు చెక్కేసే తాప్సీ–మాథియాస్లు.. ఇప్పుడు పెళ్లి చేసుకుని వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టాలని నిశ్చయించుకున్నారట. దీంతో కుటుంబసభ్యులు వీరి వివాహానికి డేట్ కూడా ఫిక్స్ చేశారని జోరుగా ప్రచారం జరుగుతోంది. మరి ఇందులో ఎంత వరకు నిజముందో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.


PAY BACK TO SOCIETY – SNEHA CLUB · SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com